ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	585.20 (298.0120)	2,57,545	2,57,545
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	642.93 (3.92)	389.29	652.60
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	171.4546 (40.4448)	2,12,271	1,88,278

చికెన్ ధరలు	లైవ్ : రూ.144	డ్రెస్ : రూ.220	స్కిన్‌లెస్ : రూ.245

రాష్ట్రానికి విద్యుత్ వెలుగులు అందించేందుకు యాదాద్రి థర్మల్ పవర్‌స్టేషన్ సిద్ధమవుతోంది. పవర్‌ప్లాంట్ నిర్మాణంలో ఒక్కో ఘట్టాన్ని విజయవంతంగా పూర్తిచేస్తున్న జెన్‌కో యంత్రాంగం విద్యుదుత్పాదన చేపట్టేందుకు అవసరమైన కార్యాచరణను ఒక్కోటిగా నెరవేరుస్తోంది. శుక్రవారం కీలకమైన యూనిట్-1 నుంచి ఉత్పత్తయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానించే ప్రక్రియను ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రారంభించారు.
- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి, నల్లగొండ)



థర్మల్ విద్యుత్ 1వ యూనిట్‌ను జాతికి అంకితం చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి, చిత్రంలో మండలి చైర్మన్ గుత్తా, మంత్రులు ఉత్తమ్, వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే

ఫిబ్రవరి నుంచి.. థర్మల్ వెలుగులు

- యాదాద్రి పవర్ ప్లాంట్‌లో 4,000 మెగావాట్ల విద్యుదుత్పాదన
- పర్యావరణ అనుమతులు రావడంతో ముమ్మరంగా పనులు
- మార్చి 2026 నాటికి మొత్తం ప్లాంట్ సిద్ధం చేసేలా కార్యాచరణ
- హామీ ఇచ్చిన ఉపముఖ్యమంత్రి భట్టి

జిల్లాలోని దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి ఇప్పటి వరకు రెండు యూనిట్ల ద్వారా 1,600 మెగావాట్ల విద్యుదుత్పత్తికి లైన్‌క్లియర్ అయింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరునాటికి మిగిలిన మూడు యూనిట్లు కలిపి మొత్తం 4వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి చేపట్టడమేగాక దీన్ని గ్రిడ్‌కి అనుసంధానం చేసేందుకు అవసరమైన పనులన్నీ పూర్తిచేస్తామని జెన్‌కో ఇంజనీర్లు శుక్రవారం జరిగిన సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టికి వివరించారు.

ముమ్మరంగా సాగుతున్న పనులు..

థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ పర్యావరణవేత్తలు జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసువేశారు. ఈ కేసుతో పర్యావరణ అనుమతులను కేంద్ర పర్యావరణ సంస్థ నిలిపివేసి, ప్రజాభిప్రాయసేకరణ చేపట్టాలని ఆదేశించింది. ఈ మేరకు 2024 ఫిబ్రవరి 20న మరోసారి ప్రజాభిప్రాయసేకరణ చేపట్టి ఆమోదం తీసుకొని ఆ వివరాలనే జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్‌కు అధికారులు నివేదించారు. అనంతరం గ్రీన్ ట్రిబ్యునల్ కేసును కొట్టివేయడంతో, కేంద్ర పర్యావరణ సంస్థ అదే ఏడాది జూలై 5న అనుమతులు మంజూరుచేసింది. దీంతో అప్పటి నుంచి పనుల వేగం పెరిగింది. రాష్ట్ర ఇంధనశాఖ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి స్వయంగా ప్రతీ వారం అధికారులు, ఇంజనీర్లతో సమీక్షలు నిర్వహిస్తూ పనుల పురోగతికి లక్ష్యం విధించడంతో పనుల్లో వేగం పెరిగింది. మొత్తం ఐదు యూనిట్లకు శుక్రవారం నాటికి రెండు యూనిట్లకు సంబంధించి పూర్తి విద్యుదుత్పాదన ప్రక్రియ ప్రారంభమైంది. ఉత్పత్తయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు సైతం అనుసంధానం చేశారు.

యూనిట్-4కు సంబంధించి ఇప్పటికే సింక్రనైజేషన్ ప్రక్రియ పూర్తిచేయగా, ఈ నెలాఖరుకు సీవోడీ (కమర్షియల్ ఆపరేషన్ డిక్లరేషన్) ప్రకటిస్తామని వెల్లడించారు. మూడో యూనిట్‌కు సంబంధించి వచ్చే సెప్టెంబరు నెలాఖరుకు సింక్రనైజేషన్ పూర్తిచేసి, అక్టోబరు నెలాఖరుకు సీవోడీ ప్రకటించాలని నిర్ణయించారు. చివరగా ఐదో యూనిట్‌ను డిసెంబరు నెలాఖరు నాటికి సింక్రనైజేషన్ పూర్తిచేసి, వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరునాటికి సీవోడీ ప్రకటించాలని ఉన్నత స్థాయి సమీక్షలో నిర్ణయించారు. అదే సమయంలో రైల్వేలైన్ల నిర్మాణం, స్టాక్‌యార్డులు, ఫ్లైయాష్ రవాణా చర్యలు పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. నవంబరు నెలాఖరునాటికి ప్లాంటు వద్ద రైల్వే యార్డుల పనుల పూర్తికి ఆదేశాలు జారీచేశారు. అదే విధంగా ప్లాంట్ అధికారులు, సిబ్బంది నివాసాలకు ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌నకు డిప్యూటీ సీఎం భట్టి భూమిపూజ చేశారు. దీన్ని 2027 నవంబరు నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు.

పంద్రాగస్టులోగా ఉద్యోగాలు

జాతి ప్రయోజనాలు, రాష్ట్ర ప్రగతి కోసం తరతరాలుగా కుటుంబాలకు ఆదరువైన భూములు ఇచ్చిన త్యాగధనులను ప్రభుత్వం గుర్తిస్తుందని, వారి...

- మిగతా 8వ పేజీలో...

అత్యవసరమైతే 30శాతం విదేశీ బొగ్గు

యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ పనులు ప్రారంభించినప్పుడు 50శాతం విదేశీబొగ్గు, మరో 50శాతం స్వదేశీ బొగ్గుతో ప్లాంట్ నిర్వహిస్తామని ప్రభుత్వం పేర్కొంది. అనంతర కాలంలో మొత్తం స్వదేశీ బొగ్గుతోనే నిర్వహిస్తామని, తప్పనిపరిస్థితి ఎదురైతే, ఏదైనా ప్రత్యేక సందర్భంలో 30శాతం మేర విదేశీ బొగ్గును వినియోగించే ప్రయత్నం చేస్తామని తాజాగా ప్రభుత్వం ప్రకటించింది.

15లోపు ఉద్యోగాలు, పరిహారం
డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క 7

నేటి నుంచి ప్రధానోపాధ్యాయుల

పదోన్నతుల ప్రక్రియ

11లోగా పూర్తికి విద్యాశాఖ సన్నాహాలు



నల్లగొండ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలలోని గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతుల ప్రక్రియ శనివారం ప్రారంభం కానుంది. విద్యాశాక ఇప్పటికే షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఖాళీలను ప్రకటించి అర్హులైన టీచర్లకు పదోన్నతులు కల్పించనున్నారు. ఈ నెల 2 నుంచి 11వ తేదీ వరకు ఈ ప్రక్రియను పూర్తి చేసేలా పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పనిచేసే సెకండరీ గ్రేడ్ టీచర్లకు ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్‌లుగా, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు పొందనున్నారు. స్కూల్ అసిస్టెంట్‌లకు గెజిటెడ్ హెచ్‌ఎంలుగా పదోన్నతులు కల్పించనున్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 100 నుంచి 120 మంది వరకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు పొందే అవకాశం ఉంది. గత ఏడాది జూన్, జూలైలో ఉపాధ్యాయులుకు పదోన్నతులు కల్పించగా, ఇటీవలే ఏడాది పూర్తయింది. మళ్లీ పదోన్నతులు కల్పిస్తుండటంతో ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పదోన్నతుల ప్రక్రియతో ప్రాథమిక పాఠశాలల్లో ఖాళీలు ఏర్పడే అవకాశం ఉంది.

షెడ్యూల్ ఇలా..

- ఈ నెల 2న వెబ్‌సైట్‌లో ఖాళీల ప్రదర్శన
- 3న సీనియార్టీ జాబితాలపై అభ్యంతరాల స్వీకరణ
- 4, 5వ తేదీల్లో స్కూల్ అసిస్టెంట్ల సీనియార్టీ జాబితా వెల్లడి
- 6న ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతికి స్కూల్ అసిస్టెంట్ల నుంచి వెబ్ ఆప్షన్ల స్వీకరణ
- 7న పదోన్నతుల ఉత్తర్వుల జారీ, ఖాళీల ప్రకటన, అభ్యంతరాల స్వీకరణ
- 8న ఎస్జీటీ సీనియార్టీ తుది జాబితా విడుదల
- 10న స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించేందుకు ఎస్జీటీలకు వెబ్ ఆప్షన్ ప్రక్రియ ప్రారంభం
- 11న ఎస్జీటీలకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి ఉత్తర్వుల జారీ

దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచాలి



సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

మిర్యాలగూడ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులకు ఇస్తున్న పెన్షన్‌ను రూ.3వేల నుంచి రూ.6వేలకు పెంచాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం పట్టణంలోని విద్యానగర్‌లో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన చేయూత పెన్షన్‌దారుల జిల్లా సన్నాహక సదస్సులో ఆయన మాట్లాడారు. తీవ్ర వైకల్యం, కండరాల క్షీణత కలిగిన వారికి ప్రభుత్వం నెలకు రూ.15వేలు పింఛన్ మంజూరు చేయాలన్నారు. ఏపీ రాష్ట్రంలో దివ్యాంగులకు రూ.15వేలు పింఛన్ ఇస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ప్రకటించినట్టు దివ్యాంగులకు రూ.6వేలు, చేయూత పెన్షన్‌దారులు, వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళ, గీత కార్మికులకు పెన్షన్ రూ.4016కు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా పెన్షన్లను పెంచలేదన్నారు. పెన్షన్‌ల పెంపుకోసం ఈ నెల హైదరాబాద్‌లో దివ్యాంగుల మహాగర్జన సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సభకు దివ్యాంగులు సహా పింఛన్‌దారులందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త వెంకన్న యాదవ్, రాష్ట్ర సమన్వయకర్త జానకిరామయ్య చౌదరి, రాష్ట్ర నేత అహ్మద్‌ఖాన్, జాతీయ నేత అందె రాంబాబు, గడ్డం ఖాసీం, వెంకటాచారి, సైదులు, రాజేష్, చైతన్య రెడ్డి, ఇంద్ర చౌదరి, శ్రీనివాస్, రామేశ్వరీ, లక్ష్మి, సువర్ణ, శంకర్, మదన్‌నాయక్, నాగరాజు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమంలో రాష్ట్రం అగ్రగామి



సొసైటీ గోదామును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేలు, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

ఎమ్మెల్యే మందుల సామేలు

శాలిగౌరారం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): రైతే రాజుగా భావించి రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం శాలిగౌరారంలో రూ.90లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక సహకార పరపతి సంఘం కార్యాలయ భవనం, గోదాములను డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నా, దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. రుణమాఫీ చేసి తిరిగి కొత్త రుణాలు కూడా ఇస్తోందన్నారు. యూరియా కొరత లేకుండా రైతులకు చాలినంత ఎరువులు అందుబాటులో ఉంచిందన్నారు. నూతనంగా నిర్మించిన సహకారం సంఘం భవనం విశాలంగా, రైతులకు ఎంతో సౌకర్యవంతంగా ఉందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్లు పాశం సంపత్‌రెడ్డి, గుడిపాటి సైదులు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ నాగేశ్వరరావు, ఆడిటర్ జమీల్, నకిరేకల్ బ్రాంచ్ మేనేజర్ కరుణాకర్‌రెడ్డి, శాలిగౌరారం సింగల్ విండో చైర్మెన్ తాల్లూరి మురళీ, మార్కెట్ కమిటీ చైర్మెన్ పాదూరి శంకర్ రెడ్డి, వైస్ చైర్మన్ నరిగే నర్సింహ, సీఈవో నిమ్మల ఆంజనేయులు, నోముల రవికుమార్, పనికెర కృష్ణ, వంగూరి కవిత వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో కళ్యాణ్ చక్రవర్తి

డిప్యూటీ డీఎంహెచ్‌వో కళ్యాణ్ చక్రవర్తి

మర్రిగూడ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో కళ్యాణ్ చక్రవర్తి సూచించారు. శుక్రవారం మర్రిగూడ పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. వాటిని నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ మురుగు గుంతలు, నీటి తొట్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో గర్భిణులను ఆశా వర్కర్లు గుర్తించి, వారికి అవగాహన కల్పించి ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవం చేయించుకునేలా చూడాలన్నారు. సమావేశంలో డాక్టర్ దీప్తి, మర్రిగూడ మండల వైద్యాధికారి డాక్టర్ శాలిని, డాక్టర్ దీపక్, తదితరులు పాల్గొన్నారు.

నెంబరు ప్లేట్

మారిస్తే కుదరదు

- వాహనాలన్నింటికీ హెచ్‌ఎస్‌ఆర్పీ ఉండాల్సిందే
- పాత వాహనాలన్నింటికీ బిగించేందుకు సన్నాహాలు
- సెప్టెంబరు 30వరకు గడువు విధించిన కేంద్ర ప్రభుత్వం



వాహనాలన్నింటికీ హెచ్‌ఎస్‌ఆర్పీ (హైసెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్) బిగించుకోవాలని కేంద్ర ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీచేసింది. ఇకపై పాత, కొత్త వాహనాలతో సంబంధం లేకుండా అన్నింటికీ హైసెక్యూరిటీ నంబర్ ప్లేట్ అమర్చుకోవాల్సిందే.
- (ఆంధ్రజ్యోతి, యాదాద్రి)

కొంతమంది వాహనదారులు ఏళ్లుగా టెంపరరీ రిజిస్ట్రేషన్ నెంబర్‌తోనే గడిపేస్తున్నారు. మరికొంతమంది వాహనాలు ఇతరుల వద్ద కొనుగోలు చేసి వారి పేరున బదిలీ చేసుకోవడం లేదు. అయితే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు పోలీసులు విచారణలో వాహనానికి సంబంధించిన ఆర్సీలను పరిశీలిస్తే, వాహనం నడిపేది ఒకరైతే, రిజిస్ట్రేషన్ మరొకరి పేరుతో ఉంటోంది. అయితే పాత, కొత్త తేడా లేకుండా వినియోగించే వాహనం ఏదైనా విధిగా హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్ ఉండాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం పాత నెంబర్లు ఉన్న వాహనాల నంబర్ ప్లేట్లు మార్చుకునేందుకు సెప్టెంబరు 30వరకు కేంద్రం గడువు విధించింది.

నెంబర్ ప్లేట్ పొందడం ఇలా..

హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్ పొందాలంటే రవాణాశాఖ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. వాహనదారులు ఎస్ఐఏఎం వెబ్‌సైట్ ఆధారంగా వీటిని పొందవచ్చు. ఈ వెబ్‌సైట్ పేజీని ఓపెన్ చేయగానే అందులో హెచ్‌ఎస్‌ఆర్పీ రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్‌ను ఎంచుకోవాలి. వాహన వివరాలు నమోదు చేసి బుక్ చేసుకోవాలి. వాటి ఆధారంగా తగిన రుసుము చెల్లించిన పక్షంలో నెంబర్ ప్లేట్ ఇంటికే వస్తుంది. దాన్ని వాహనానికి బిగించి ఆ ఫొటోను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి.

ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాలను పెంచుకోవాలి



కనగల్ పాఠశాలలో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈవో భిక్షపతి

డీఈవో బొల్లారం భిక్షపతి

కనగల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని డీఈవో బొల్లారం భిక్షపతి అన్నారు. శుక్రవారం కనగల్ హైస్కూల్‌లో జరిగిన కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. కాంప్లెక్స్ సమావేశాలకు ఉపాధ్యాయులు విధిగా హాజరుకావాలన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. అనంతరం కనగల్ కేజీబీవీని తనిఖీచేసి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. వంట గదితో పాటు పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఆయన వెంట ఎంఈవో పద్మ, కాంప్లెక్స్ హెచ్‌ఎం విద్యాభార్గవి, కేజీబీవీ ఎస్‌వో స్వప్న, సీఆర్‌పీలు ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

రజాకారులను తరిమిన యోధుడు కృష్ణమూర్తి



కాచం కృష్ణమూర్తి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నారి అయిలయ్య

వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి అయిలయ్య

నల్లగొండ రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): భూస్వాములను, నిజాం రజాకారులను తరిమిన రైతాంగ సాయుధ పోరాట యోధుడు కాచం కృష్ణమూర్తి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి అయిలయ్య, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ అన్నారు. కాచం కృష్ణమూర్తి వర్ధంతి సందర్భంగా శుక్రవారం దొడ్డి కొమరయ్య భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల కోసం పలు నిర్బంధాలను అధిగమించారని, పీడిత ప్రజల పక్షాన నిలిచిన మహోత్తర సాయుధ రైతాంగ పోరాటంలో సముచిత పాత్రను కృష్ణమూర్తి పోషించారని గుర్తుచేశారు. పోరుబాటలో ప్రజలను చైతన్యం చేస్తూ కష్టజీవుల రాజ్యస్థాపన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, మన్నెం భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

ఎస్జీటీలను ప్రాథమిక పాఠశాలల్లోనే సర్దుబాటు చేయాలి

ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లచ్చిరాం

రామగిరి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల పదోన్నతుల సమయంలో సర్దుబాటు ప్రక్రియ సరికాదని, ఎస్జీటీలను ప్రాథమిక పాఠశాలల్లోనే ఉంచాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడావత్ లచ్చిరాం శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పదోన్నతుల సమయంలో సర్దుబాటు చేయడం ద్వారా ప్రాథమిక పాఠశాలల్లో భారీగా ఖాళీలు ఏర్పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం చాలా ఉన్నత పాఠశాలల్లో సర్‌ప్లస్ ఉపాధ్యాయులు ఉన్నారని, వారిని అవసరం ఉన్న చోట సర్దుబాటు చేయాలన్నారు.

ఎస్జీటీలను విద్యార్థుల సంఖ్య పెరిగిన ప్రాథమిక పాఠశాలల్లో సర్దుబాటు చేయాలన్నారు. అలాగే పదోన్నతుల ప్రక్రియతో ప్రాథమిక పాఠశాలల్లో భారీగా ఖాళీలు ఏర్పడి విద్యార్థులకు గుణాత్మక విద్య అందదన్నారు. ఖాళీలను వెంటనే డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేయాలని కోరారు.

పాఠశాల భళా డీలా

ఉపాధ్యాయుల కృషి, పట్టుదలతో కొన్ని ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలకు దీటుగా నిలుస్తుండగా, అదేవారి నిర్లక్ష్యం కారణంగా కొంతమందికి శాపంగా పరిణమిస్తున్నాయి. యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణం బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల కృషితో ఈ ఏడాది 52 మంది నూతనంగా విద్యార్థులు చేరారు. అందులో ప్రైవేట్ పాఠశాలల నుంచి వచ్చిన వారూ ఉన్నారు. అదే సమయంలో సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని గుర్రంబోడులోని ఆశ్రమ పాఠశాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో విద్యార్థులు తగ్గుముఖం పడుతున్నారు.

చార్ట్‌లు, టీవీ ద్వారా విద్యాబోధన

- పచ్చదనంతో ఆహ్లాదకర వాతావరణం
- ప్రైవేట్ నుంచి 52 అడ్మిషన్లు



తరగతి గదులు, వరండాలలో అక్షర మాలల చాట్ లు

(ఆంధ్రజ్యోతి-చౌటుప్పల్‌టౌన్)

కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణం బీసీకాలనీలోని ప్రాథమిక పాఠశాల నిలుస్తోంది. ఉపాధ్యాయ బృందం అందిస్తున్న విద్యాబోధనకు ఆకర్షితులై తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల నుంచి ఈ పాఠశాలలో తీసుకున్నారు. ఇలా 52 అడ్మిషన్లు వచ్చాయి. ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో 126 మంది విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నారు. నాలుగు గదులలో ఐదు తరగతులను నిర్వహిస్తున్నారు. ముగ్గురు ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ఒక ప్రైవేట్ టీచర్ బోధన చేస్తున్నారు. ప్రస్తుతం ఒక పోస్ట్ ఖాళీగా ఉంది. మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోటా నిధుల నుంచి రూ.11.50 లక్షలను వెచ్చించి ఒక తరగతి గదిని నిర్మిస్తున్నారు. పాఠశాల క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తోంది. పచ్చని చెట్లతో పాఠశాల ఆవరణ పచ్చదనంతో నిండి ఉండడంతో విద్యార్థులకు స్వచ్ఛమైన గాలి లభిస్తోంది. దీంతో విద్యార్థులు ఎంతో ఆరోగ్యంగా కనిపిస్తున్నారు. ప్రతి రోజూ ఉదయం జరిగే ప్రార్థనకు ఉపాధ్యాయులు 10 నిమిషాలకు ముందుగానే చేరుకుంటారు. విద్యార్థుల పరిశుభ్రత, ఆరోగ్యం, సమయ పాలన, ఆహార వ్యవహారాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. పాఠశాలకు గైర్హాజరయ్యే విద్యార్థుల ఇళ్లకు హెచ్‌ఎం హర్షవర్ధన్‌రెడ్డి నేరుగా వెళ్లి ఆరా తీయడంతో పాటు చదువు ప్రాముఖ్యంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు.

తరగతి గదులతో పాటు

తరగతి గదులతో పాటు వరండాలో చార్ట్‌లను ఏర్పాటుచేశారు. తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్ట్‌లకు సంబంధించిన చార్ట్‌లతో పాటు విద్యార్థులను ఆకర్షించే చిత్రపటాలను గోడలపై అతికించారు. ఎటుచూసినా తెలుగు, ఇంగ్లీష్ అక్షరమాలలు, గుణితాలు, ఎక్కాలు,లెక్కల తదితర చార్ట్‌లు కనిపిస్తాయి. ఈ చార్ట్‌లలోని సరళమైన పదాలు విద్యార్థుల అవగాహన స్థాయిని పెంచడానికి దోహదం చేస్తున్నాయి. పాఠశాల హెచ్‌ఎం కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డి సొంత ఖర్చులతో వీటిని ఏర్పాటు చేయించారు.

మంచు లక్ష్మి స్వచ్ఛంద సంస్థతో..

సినీ నటి మంచు లక్ష్మికి చెందిన టీచింగ్ ఫర్ చేంజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఐదవ తరగతి గదిలో టీవీని ఏర్పాటుచేశారు. టీవీ వీక్షణతో విద్యార్థులకు టీచర్స్ బోధన చేస్తున్నారు. అదేవిధంగా ఆ తరగతి గోడలకు ఆకర్షణీయమైన పెయింటింగ్‌ను వేశారు.

కనీస అభ్యాసన సామర్థ్యాల్లో భాగంగా



కనీస అభ్యాసన సామర్థ్యాల (ఎఫ్ఎల్ఎన్)లో భాగంగా చార్ట్‌ల ద్వారా సరళమైన పదాలతో విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా బోధనలు చేస్తున్నాం. అక్షర మాలలు, తెలుగు, ఇంగ్లీష్, గణితానికి సంబంధించిన అంశాలకు చెందిన కొన్నిచార్ట్‌లను గోడలకు అతికించగా, మరికొన్నింటిని విద్యార్థులకు అందజేశాం. వీటితో ఇంటి వద్ద మరోసారి పునశ్చరణకు అవకాశం ఉంటుంది. ఈ ఏడాది 52 కొత్త అడ్మిషన్లు రాగా, అందులో ఎక్కువగా ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులే ఉన్నారు.

- కంచర్ల హర్షవర్ధన్ రెడ్డి, హెచ్‌ఎం, బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల చౌటుప్పల్

ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన చాలా బాగుంది



ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చాలా బాగుంది. ప్రైవేట్ పాఠశాల నుంచి మా ఇద్దరు పిల్లలను తీసి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించా. ఒకరు 3, మరొకరు 4 వ తరగతులు చదువుతున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు శ్రద్ధగా పిల్లలకు విద్యా బోధన చేస్తున్నారు. జనరల్ నాలెడ్జ్ విషయాలను కూడా చెబుతున్నారు. గత నాలుగేళ్లుగా ప్రైవేట్ పాఠశాలలో రూ.వేల ఫీజులు చెల్లించి నష్టపోయా. ఇప్పుడు ఇంటి వద్ద పిల్లలు క్రమశిక్షణతో మంచిగా చదువుకోవడం సంతోషంగా ఉంది.

- ఎం.సురేష్‌యాదవ్, విద్యార్థి తండ్రి, చౌటుప్పల్

అస్తవ్యస్తంగా గుర్రంబోడు ఆశ్రమ పాఠశాల



తలుపులు లేని మరుగుదొడ్లు

(ఆంధ్రజ్యోతి-మఠంపల్లి)

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ముంపు బాధిత గిరిజనుల పిల్లల విద్యాభ్యాసం కోసం ఏర్పాటుచేసిన ఆశ్రమ పా ఠశాల సరైన నిర్వహణ లేక అస్తవ్యస్తంగా తయారైంది. సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రానికి సుమారు 10కిలోమీటర్ల దూరంలోని గుర్రంబోడులో రెండుదశాబ్దాల కిందట గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను ఏర్పాటుచేశారు. మూడోవ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఇంగ్లీషు, తెలుగు మీడియంలో కలిపి ప్రస్తుతం 42 మంది విద్యార్థులు ఉన్నారు. కరోనా కంటే ముందు 280 మంది విద్యార్థులుండగా ప్రస్తుతం 42 మంది ఉన్నారు. 2022-23లో 180మంది, 2023-24లో 80, 2024-25లో 70, ఈ ఏడాది 42 మందికి తగ్గారు. వీరికి వంట చేసేందుకు మాత్రం కాంట్రాక్ట్ పద్ధతిలో 10 మంది వర్కర్లు ఉన్నారు. పాఠశాలలో పిల్లలు లేక వెలవెలబోతోంది. విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం కల్పించేందుకు ప్రభుత్వం ఆరు కంప్యూటర్లను మంజూరు చేసి ఓ ఉపాధ్యాయుడిని నియమించింది. అయితే కంప్యూటర్లు పనిచేయకపోవడంతో మూలనపడేశారు. అదేవిధంగా విద్యుత్ అంతరాయం లేకుండా ఉండేందుకు రూ.2 లక్షలతో సోలార్ ప్లాంట్ మంజూరు చేసి సరైన వాడకం లేకపోవడంతో మరమ్మతులకు గురైంది. మరుగుదొడ్లకు తలుపులు లేవు. చేతి పంపులు, పాఠశాలలో ఉన్నా బోరు పని చేయడం లేదు.

ఆశ్రమ పాఠశాలను మండల కేంద్రానికి మార్చాలి



మండలకేంద్రానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో విద్యార్థులను పంపేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపడంలేదు. ఆటోలు, బస్సుల సౌకర్యం లేదు. మండల కేంద్రంలోనే ఆశ్రమ పాఠశాల నిర్మిస్తే న్యాయం జరుగుతుంది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అస్తవ్యస్తంగా తయారైంది. పాఠశాలను మండల కేంద్రానికి మార్చాలి, లేనిపక్షంలో బస్సు సౌకర్యం కల్పించాలి.

- బానోతు నాగేశ్వరావునాయక్, గిరిజన సంఘం జిల్లా నాయకుడు

సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లా

ఆశ్రమ పాఠశాలలోని సమస్యలను జిల్లా అధికారులకు విన్నవించా. ప్రతి ఏడాది పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయుల సహకారంతో విస్తృత ప్రచారం చేస్తున్నాం. పాఠశాల మండల కేంద్రానికి దూరంగా ఉండటం, రవాణా సౌకర్యం లేకపోవడంతో పిల్లలను పంపించేందుకు ఆసక్తి చూపడం లేదు. విద్యార్థుల సంఖ్య బట్టి ప్రతి రోజూ మెనూ పాటిస్తున్నాం.

- బీ వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం

రికార్డు స్థాయిలో బాలకార్మికుల విముక్తి

నల్లగొండ క్రైం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : ఆపరేషన్ ముస్కాన్ ద్వారా నల్లగొండ జిల్లాలో రికార్డు స్థాయిలో బాలకార్మికులకు విముక్తి కల్పించామని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. జూలైలోనే 90 కేసుల్లో 106 మంది బాలకార్మికులకు రెస్క్యూ కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించామన్నారు. కేంద్ర హోంశాఖ ఆదేశాల ప్రకారం రాష్ట్ర పోలీస్ శాఖ నేతృత్వంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను జిల్లా పోలీస్‌శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహించి వెట్టిచాకిరిలో మగ్గుతున్న బాలలకు విముక్తి కల్పిస్తుందన్నారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బాలకార్మికులు, వ్యభిచార కూపంలో చిక్కుకున్న మైనర్లు, వీధిబాలలు, ఇసుక బట్టీల్లో పనిచేసే కార్మికులు, ముష్టిమాఫియా చేతిల్లో బందీలుగా ఉన్నవారిని, పరిశ్రమల్లో పనిచేసే వారికి విముక్తి కల్పించామన్నారు. జిల్లాలోని మూడు సబ్ డివిజన్లలో పోలీస్‌శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్‌మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్‌మెంట్, వివిధ డిపార్‌మెంట్ల అధికారుల సమన్వయంతో బృందాలును ఏర్పాటుచేసి జూలై మాసంలోనే 106 మంది పిల్లలను విముక్తి కల్పించామన్నారు. వీరిలో 94మంది బాలురు, 12 మంది బాలికలు ఉన్నారన్నారు. బిహార్, చత్తీస్‌ఘడ్, ఒడిషా, ఉత్తర్ ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారని తెలిపారు.

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం



శంకర్(ఫైల్‌ఫొటో)

మిర్యాలగూడ అర్బన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడు గ్రామసమీపంలో నాగార్జునసాగర్ కాల్వలో ఈతకెళ్లి గల్లంతైన చౌగాని శంకర్(38) మృతదేహం శుక్రవారం లభ్యమైంది. జూలై 30న కాల్వలో గల్లంతైన అతడి ఆచూకీ కోసం స్థానికులు, పోలీసుల సహకారంతో గాలించారు. సూర్యాపేట జిల్లా మునగాల వద్ద సాగర్‌కాల్వలో గుర్తుతెలియని మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో మునగాల పోలీసులు మిర్యాలగూడ రూరల్ పోలీసులకు సమాచామివ్వగా బాధిత కుటుంబసభ్యులతో అక్కడి చేరుకున్నారు. ఆనవాళ్లను గుర్తించిన కుటుంబసభ్యులు శంకర్ మృతదేహంగా గుర్తించడంతో మిర్యాలగూడ ఏరియాఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించగా అంత్యక్రియలు పూర్తిచేశారు. కాగా, శంకర్ తండ్రి వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు. శంకర్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

రెండు ఆటోలు ఢీ : భర్త మృతి, భార్యకు గాయాలు



రహదారిపై ఆటో, చిందరవందరగా పడిన కోడిగుడ్లు

మునగాల, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా మునగాల మండలంలోని ఆకుపాముల సమీపంలో శుక్రవారం రెండు ఆటోలు ఢీకొన్న ఘటనలో భర్త మృతి చెందగా, భార్యకు గాయాలయ్యాయి. ఎస్ఐ బీ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చిలుకూరు మండలం రామాపురం గ్రామానికి చెందిన పాలమాకుల సోమయ్య(45) భార్య ధనలక్ష్మిలు కోడిగుడ్ల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కాగా మునగాల మండలం ఆకుపాముల సమీపంలోని కోళ్ల ఫారంలోని కోడి గుడ్లను తీసుకుని ఆటో నడుపుతూ భార్యతో కలిసి కోదాడ వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో వెనుక నుంచి ట్రాలీ ఆటో అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో కోడిగుడ్ల ఆటో బోల్తా పడింది. సోమయ్యకు తీవ్రగాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. వెంటనే 108 వాహనంలో కోదాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స పొందేలోపే మృతి చెందారు. భార్య ధనలక్ష్మికి స్వల్పగాయాలయ్యాయి. కుమారుడు కార్తీక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ తెలిపారు.

విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి



భువనగిరి రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మండలంలో విద్యుదాఘాతానికి గురై పాడిగేదె మృతి చెందింది. ముత్తిరెడ్డిగూడెంలో గ్రామానికి చెందిన పాడిరైతు జక్కుల అంజనేయులు పాడిగేదె రోజువారిగా మేత మేసేందుకు వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు రూ.1.50 లక్షల విలువైన పాడిగేదె మృతితో ఉపాధి కోల్పోయిన బాధిత రైతుకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని తాజా మాజీ ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.

సాగర్ ప్రాజెక్టు భద్రతపై సీఆర్‌పీఎఫ్ అధికారుల నిర్లక్ష్యం

- అనుమతి లేకున్నా ప్రధానడ్యాంపైకి ప్రైవేటు వాహనాలు



సాగర్ ప్రధాన డ్యాంపైకి వెళ్తున్న ప్రైవేటు వాహనాలు

నాగార్జునసాగర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): రెండు తెలుగు రాష్ట్రాల అన్నపూర్ణగా పేరొందిన బహుళార్థక సాధక నాగార్జునసాగర్ ప్రాజెక్టు భద్రతపై సీఆర్‌పీఎఫ్, ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ప్రధాన డ్యాంకు ముందు భాగంలో తెలంగాణా నుంచి ఏపీకి వాహనాలు వెళ్లేందుకు వంతెన నిర్మించారు. ఆ వంతెన 1964 సెప్టెంబరులో వచ్చిన వరదలకు (అప్పటికి ప్రాజెక్టు క్రస్ట్‌గేట్లు అమర్చలేదు) కొట్టుకుపోయింది. దీంతో అప్పటి నుంచి ఏపీకి వెళ్లే వాహనాలన్నీ ప్రధాన డ్యాం మీదుగా వెళ్తుండేవి. వాహనాల రాకపోకలు కొనసాగితే డ్యాం భద్రత, పటిష్ఠత దెబ్బతింటుందని నిపుణులు సలహాఇచ్చారు. అంతేకాకుండా సాగర్ డ్యాంకు ఉగ్రవాద ముప్పు పొంచి ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. దీంతో 2004లో సాగర్ ప్రాజెక్టుకు దిగువన కిలోమీటర్ దూరంలో రూ.24 కోట్లతో తెలుగు రాష్ట్రాలను కలుపుతూ కొత్త వారధిని నిర్మించారు. 2005లో ఈ వంతెనను ప్రారంభించారు. అప్పటినుంచి ప్రధాన డ్యాంపైకి ఎటువంటి వాహనాలను రానివ్వకుండా ఎస్‌పీఎఫ్, పోలీసు బలగాలతో ఇరువైపులా భద్రతను ఏర్పాటుచేశారు. ప్రధాన డ్యాంపైకి కేవలం ప్రాజెక్టు ఇంజనీర్లు, అధికారుల వాహనాలు మాత్రమే అనుమతించేవారు. 2023 నవంబరు 29 తేదీన రెండు తెలుగు రాష్ట్రాల మధ్యన జలవివాదం నెలకొనడంతో డ్యాం భద్రతను కేంద్రం సీఆర్‌పీఎఫ్ బలగాలకు అప్పగించింది. అప్పటి నుంచి ప్రాజెక్టుకు ఇరువైపులా సీఆర్‌పీఎఫ్ బలగాలే పహారా కాస్తున్నాయి. ప్రస్తుతం ప్రాజెక్టు క్రస్ట్‌గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తుండటంతో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి కృష్ణమ్మ పరవళ్లను తిలకించేందుకు పెద్దసంఖ్యలో పర్యాటకులు సాగర్‌కు వస్తున్నారు. ప్రధాన డ్యాంపైకి ప్రైవేటు వాహనాల అనుమతి లేకున్నా సీఆర్‌పీఎఫ్ సిబ్బంది తమఇష్టం వచ్చినట్లు ప్రైవేటు వాహనాలకు అనుమతిస్తున్నారు.సిఫారసు లేఖలుంటేనే డ్యాం మీదకు అనుమతులిస్తున్నారు. దీంతో ప్రధాన డ్యాంపై భారీగా వాహనాలతో పాటు పర్యాటకులు వస్తున్నారు. డ్యాం, పటిష్ఠత దృష్ట్యా వాహనాలను, ప్రైవేటు వ్యక్తులను అనుమతించవద్దని నిఘా వర్గాలు తెలిపినా సీఆర్‌పీఎఫ్ సిబ్బంది మాత్రం తమ ఇష్టం వచ్చినట్లు అనుమతులు ఇస్తున్నారు. సామాన్యులు డ్యాం చూడటానికి వెళ్తే భద్రత సాకులు చూపిస్తూ డ్యాంపైకి అనుమతించకుండా వెనక్కి పంపిస్తున్నారు. అదే సిఫారసు లేఖలు ఉంటే మాత్రం భద్రత నియమాలు ఏమాత్రం పట్టించుకోకుండా అనుమతిలిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కనీసం వాహనాలను తనిఖీ చేయకుండా అనుమతించడంపై సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై పర్యాటకులు మండిపడుతున్నారు. సామాన్యులకు వర్తించే భద్రతానియమాలు వారికి వర్తించవా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా జూలై 29వ తేదీన సాగర్ క్రస్ట్‌గేట్లు ఎత్తడానికి మంత్రులు వస్తే మీడియా వాహనాలను కూడా డ్యాంపైకి అనుమతించని అధికారులు డ్యాంపైకి ప్రైవేట్ వాహనాలను అనుమతించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సీపీఎస్ రద్దు చేసే వరకూ పోరాటం



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, నాయకులు

నల్లగొండ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి):సీపీఎస్ రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకూ ప్రభుత్వంపై పోరాటాలు చేస్తామని పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో హామీ మేరకు సీపీఎస్ రద్దు చేసి ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పాతపెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. అదే డిమాండ్‌తో సెప్టెంబరు 1న హైదరాబాద్‌లో ఇందిరా పార్క్ వద్ద ఉద్యోగ, ఉపాధ్యాయులతో మహాధర్నాను చేపడుతున్నామన్నారు. ఈ ధర్నా కోసం నిర్వహిస్తున్న సన్నాహక సమావేశంలో భాగంగా నల్లగొండలో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించామని తెలిపారు. పెద్దఎత్తున ఉపాధ్యాయులు తరలి రావాలన్నారు. సీపీఎస్ రద్దు కోసం 20 ఏళ్లుగా పోరాటం చేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి పిలుపు మేరకు ఈ ధర్నాను చేపడుతున్నామని తెలిపారు. పీఆర్‌టీయూ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కాలం నారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు సుంకరి బిక్షంగౌడ్ మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేయకపోవడం, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించక పోవడమేనన్నారు. సెప్టెంబరు 1న విద్రోహదినంగా పాటిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు సత్తయ్య, శ్రీనివాస్ రెడ్డి, యూసుఫ్‌పాషా, మారం వెంకట్ రెడ్డి, గోపాల్, మదుసూదన్, సునీల్, శంకరయ్య, సత్తిరెడ్డి తదితరులు ఉన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నాగార్జునసాగర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : నాగార్జునసాగర్ హైలాన్‌కాలనీలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన దరఖాస్తులు ఆహ్వానిస్తున్న ప్రిన్సిపాల్ ఐలయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సివిల్ నాలుగు, సీఎంఈ రెండు, ఈఈఈ మూడు, గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రాలకు ఒకటి చొప్పున పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు దరఖాస్తులు కళాశాలలో అందజేయాలన్నారు. 6వ తేదీన దరఖాస్తులు పరిశీలించి, 7వ తేదీన అభ్యర్థుల ఎంపిక జాబితాను ప్రకటిస్తామన్నారు. పూర్తి వివరాలకు 7095678629 నెంబరులో సంప్రదించాలని సూచించారు.

వివిధ విభాగాల్లో విద్యార్థులకు

నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వివిధ గ్రూపుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఐలయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్‌లో గ్రూప్‌లో 24 సీట్లు, ఎలక్ట్రికల్‌లో 7 సీట్లు ఖాళీగా ఉన్నాయని, అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని 11వ తేదీన స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి చేస్తామని ప్రిన్సిపాల్ ఐలయ్య ప్రకటనలో పేర్కొన్నారు.

గురుకులం నుంచి తప్పించుకున్న విద్యార్థి

పట్టుకుని ఉపాధ్యాయులకు అప్పగించిన స్థానికులు

మోత్కూరు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి):యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి శుక్రవారం ఉదయం విరామ సమయంలో పాఠశాల నుంచి తప్పించుకున్నాడు. ఇంటికి వెళ్లేందుకు మోత్కూరు వీధుల గుండా ఏడుస్తూ హైస్కూలు చౌరస్తాలోని ఓ దుకాణం వద్దకు వచ్చాడు. అక్కడ స్థానికులు గమనించి ప్రశ్నించడంతో స్కూల్ నుంచి తప్పించుకుని వచ్చినట్లు తెలిపారు. అతడిని మాటల్లో పెట్టిన స్థానికులు స్కూల్‌కు ఫోన్ చేశారు. గమనించిన విద్యార్థి పారిపోయేందుకు ప్రయత్నించగా ఆ దుకాణంలో కూర్చున్న గ్రంథాలయ మాజీ చైర్మన్ కోమటి మత్స్యగిరి, పీఎస్ ఎస్ఎంసీ మాజీ చైర్మన్ దండ్ల కళ్యాణ్, బిక్షపతి, వినయ్ తదితరులు బాలుడికి కౌన్సిలింగ్ ఇచ్చారు. తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు. ఈ లోగా ఉపాధ్యాయులు అక్కడకు చేరుకోవడంతో విద్యార్థిని అప్పగించారు. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనలపై పాఠశాల ప్రిన్సిపాల్‌ను ఫోన్‌లో వివరణ కోరడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

అనర్హులకు కల్యాణలక్ష్మిపై విచారణ

మోత్కూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో అనర్హులకు కల్యాణలక్ష్మి అందజేతపై అధికారులు విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన సోమ లక్ష్మమ్మ తన కుమార్తె వివాహం 2011లో జరగ్గా, ఈ ఏడాది కల్యాణలక్ష్మి చెక్కు తీసుకున్నట్టు వెలుగులోకి వచ్చింది. దీంతో అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆదేశాల మేరకు తహసీల్దార్ జ్యోతి, ఆర్ఐ సుమన్ శుక్రవారం ఆ గ్రామానికి వెళ్లి విచారణ జరిపారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో కల్యాణలక్ష్మి చెక్కు తీసుకున్నందున ఆ డబ్బు ప్రభుత్వానికి వాపసు ఇవ్వాలని లేని పక్షంలో కేసు నమోదు చేస్తామని తహసీల్దార్ హెచ్చరించారు. విచారణ నివేదికను కలెక్టర్‌కు పంపుతామని, ఆయన పరిశీలించి తగిన చర్య తీసుకుంటారని తహసీల్దార్ తెలిపారు.

ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సస్పెన్షన్

మర్రిగూడ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శివ స్వరూపారాణిని సస్పెండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఆదర్శ పాఠశాల అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసాచారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, అభివృద్ధి నిధుల దుర్వినియోగం, అవకతవకలకు పాల్పడ్డారని, వాటిపై సమగ్ర విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని నెల రోజుల కిందట మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంతరాజుగౌడ్, పీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్‌కు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు నిధుల అవకతవకలు, దుర్వినియోగంపై నవీన్‌నికోలస్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఆదర్శ పాఠశాల డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ విచారణ చేపట్టారు. జూలై 28న ఆయన మర్రిగూడ ఆదర్శ పాఠశాలను సందర్శించి ప్రిన్సిపాల్ శివ స్వరూపారాణిని నిధుల ఖర్చుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిధుల ఖర్చుల వివరాలు దాచేయడంతో పాటు విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు నివేదిక అందించడంతో రాష్ట్ర ఆదర్శ పాఠశాల అదనపు డైరెక్టర్ శ్రీనివాసాచారి ప్రిన్సిపాల్ శివస్వరూపారాణిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

వ్యభిచార గృహంపై దాడి

సూర్యాపేట క్రైం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా కేంద్రంలో వ్యభిచార గృహంపై పట్టణ పోలీసులు శుక్రవారం రాత్రి దాడి చేసిన నలుగురిని అరెస్ట్ చేశారు. పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట పట్టణంలోని కలెక్టరేట్‌కు వెళ్లే రోడ్డులోని ఓ ఇంట్లో వ్యభిచారం జరుగుతుందనే సమాచారంతో స్పెషల్ బ్రాంచ్ పోలీసులు ఎస్‌బీ సిబ్బందితో పాటు పట్టణ పోలీసులు దాడి చేశారు. అక్కడ ముగ్గురు మహిళలు, ఒక పురుషుడిని అదుపులోకి తీసుకుని విచారించగా సరైన సమాధానం రాకపోవడం, వ్యభిచారానికి పాల్పడుతున్నట్లు గ్రహించి వారిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి వారిపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

అనుమతికి మించి ఇసుక అక్రమ రవాణా

అనుమతులు 9, అక్రమంగా నడుస్తున్నవి 15కు పైనే ● కొలనుపాకలో పట్టుకుని విడిచిపెట్టిన పోలీసులు



కొలనుపాక నాలుగున్నర దాటిన అనంతరం ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు

ఆలేరు రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఎలాంటి రుసుము లేకుండా ఇసుకను కూడా అందజేస్తోంది. అయితే యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు మండలంలో వారంలో రెండు రోజులు బుధవారం, శుక్రవారం రోజుల్లోనే ఇసుక తరలింపునకు రెవెన్యూ, పోలీసు అధికారులు అనుమతులు ఇస్తున్నారు. ఉదయం 11 నుంచి సాయంత్రం మూడు గంటల్లోపే అనుమతి ఇచ్చిన ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించాల్సి ఉంటుంది. కానీ దీనిని ఇసుక ట్రాక్టర్ల యజమానులు దుర్వినియోగం చేస్తున్నారు. శుక్రవారం ఇసుక తరలించేందుకు ఆలేరులోని 12 ట్రాక్టర్లు, కొలనుపాకలో 9, శారాజీపేటలో 2, టంగుటూరులో 2, మందనపల్లి 5, గుండ్లగూడెం 1 మొత్తం మండలంలో 31 ట్రాక్టర్లకు నాలుగు ట్రిప్పుల చొప్పున అనుమతులు ఇచ్చారు. అయితే కొలనుపాకలో నాలుగున్నర దాటిన అనంతరం ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. అనంతరం విడిచిపెట్టారు. కొలనుపాకలో 9 ట్రాక్టర్లు అనుమతి ఇవ్వగా అనుమతులు లేనివి 15కు పైగానే నడుస్తుండటంతో స్థానికులు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న తహసీల్దార్, పోలీసులు పట్టుకున్న ట్రాక్టర్లను ఎందుకు విడిచిపెట్టారని స్థానికులు విమర్శిస్తున్నారు. ట్రాక్టర్లకు సరైన నెంబర్లు కూడా లేవని, ట్రాక్టర్లను మైనర్లు నడిపిస్తుండటంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయంటున్నారు.

ఫర్నిచర్ దుకాణంలోకి దూసుకెళ్లిన ఇసుక ట్రాక్టర్



ఆలేరులో అదుపుతప్పి ఫర్నిచర్ దుకాణంలోకి దూసుకెళ్లిన ట్రాక్టర్

ఆలేరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో అదుపుతప్పి ఫర్నిచర్ వర్క్‌షాప్‌లోకి దూసుకెళ్లింది. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరులో శుక్రవారం జరిగింది. ఎస్ఐ వినయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఆలేరు పట్టణంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు తహసీల్దార్ అనుమతితో పెద్ద వాగు నుంచి ట్రాక్టర్ డ్రైవర్లు ఇసుకను తరలిస్తున్నారు. ఏపీ 24 ఏఎస్ 9514 నెంబరు గల ట్రాక్టర్ డ్రైవర్ ఇసుకను తీసుకుని వస్తుండగా డ్రైవర్ నిర్లక్ష్యంతో అదుపుతప్పి లక్ష్మీనర్సింహ ఫర్నిచర్ వర్క్‌షాప్‌లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో రోడ్డుపై వెళ్తున్న కొలనుపాక గ్రామానికి చెందిన వల్లపు రాజమణి మహిళ గాయపడింది. ఒక ద్విచక్రవాహనం ధ్వంసమైంది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన మహిళను చికిత్సనిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, డ్రైవర్ పరారీలో ఉన్నాడని ఎస్ఐ తెలిపారు.

ప్రమోదం మాటున.. ప్రమాదం

» ప్రాణాల మీదికి తెస్తున్న ఈత సరదా.. సెల్ఫీమోజు..
» ఉధృతంగా ప్రవహిస్తున్న సాగర్‌కాల్వ
» స్నానం కోసం వెళ్లి గల్లంతవుతున్న ప్రజలు
» ఏటా పదుల సంఖ్యలో నమోదవుతున్న కేసులు
» తీరని విషాదంలో బాధిత కుటుంబాలు

ఈత సరదా ప్రాణాల మీదికి తెస్తోంది. స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి వస్తున్న అమాయక ప్రజలు నీటి ఉధృతిని అంచనా వేయలేక అందులోపడి గల్లంతవుతున్నారు. సెల్ఫీ కోసమని కొందరు, స్నానాలు చేసేందుకు కొందరు తరు చూ ప్రమాదాల బారిన పడుతూ, కుటుంబాల్లో విషాదం నింపుతున్నారు. ప్రస్తుతం సాగర్ నుంచి కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుండడం, కాల్వలకు నీటి వరద పారుతుండడంతో తస్మాత్ జాగ్రత్త అంటూ పోలీసులు హెచ్చరిస్తున్నారు.

– (ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ అర్బన్)


ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణమ్మ

వేములపల్లి వద్ద సెల్ఫీ కోసం సాగర్ కాల్వలోకి దిగి కొట్టుకపోతున్న యువతిని కాపాడుతున్న స్థానికులు(ఫైల్)


సెల్ఫీ దిగుతున్న యువకులు

కారులో ఓ యువతి హైదరాబాద్‌వైపు వెళ్తూ నల్లగొండ జిల్లా వేములపల్లి మండలకేంద్రానికి చేరింది. నార్కట్‌పల్లి-అద్దంకి ప్రధాన రహదారికి దిగువన సాగర్ ఎడమకాల్వలో ప్రవహిస్తున్న నీటిని చూసి పరవశించిపోయింది. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఓ సెల్ఫీ తీసుకొని సోషల్‌మీడియాలో వదిలేస్తే లైక్‌లొస్తాయన్న ఆలోచన తట్టింది. కారును పక్కకు ఆపేసి వంతెన దిగువన నిల్చొని సెల్ఫీ దిగుతుండగానే కాలుజారి కాల్వలోకి పడిపోయింది. అక్కడే స్నానాలు చేస్తున్న కొందరు యువకులు, అటుగా వెళ్తున్న స్థానికులు గమనించి ఆ యువతిని కాపాడిన ఘటన గతేడాది వేములపల్లి మండలకేంద్రలో జరిగింది. నాలుగేళ్ల క్రితం ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరు లారీ డ్రైవర్లు సాగర్ కాల్వలో మెట్లపై కూర్చొని స్నానం చేస్తుండగా కాలుజారి నీటి ప్రవాహంలో ఓ వ్యక్తి కొట్టుకపోయాడు. గల్లంతైన వ్యక్తి మృతదేహం మూడు రోజుల తర్వాత కానీ లభ్యం కాలేదు. తాజాగా మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన చౌగాని శంకర్ స్నేహితులతో కలిసి సరదాగా ఈత కొట్టేందుకు కాల్వలోకి దిగి గల్లంతు కావడంతో బాధిత కుటుంబం తీరని విషాదంలో మునిగిపోగా, తన భార్య, ఇద్దరు పిల్లలు కుటుంబపెద్దను కోల్పోయారు. ఇలా ఎన్నో ఘటనలు ఏటా సాగర్ కాల్వ పరివాహక ప్రాంతాల్లో ఏదో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. నీటి ప్రవాహాన్ని నిలిపేసి మృతదేహాలను వెలికితీయడం అసాధ్యం. ఈ నేపథ్యంలో రోజుల తరబడి మృతదేహాలు నీటమునిగి జలచరాలకు ఆహారంగా మారి ఆనవాళ్లు కోల్పోతున్నాయి. కుళ్లిపోయిన దశలో ఉన్న తమ వారి మృతదేహాలను కడసారి చూపునకు నోచక మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. సెల్ఫీమోజు, ఈత సరదాతో ఆదమరచి నీటితో చేసే సాహసం విషాదాంతమవుతోంది.

ప్రమాదాన్ని గుర్తించలేక..

» ఆహ్లాదం మాటున దాగిన ప్రమాదాన్ని గుర్తించలేక పలువురు జలసమాధైన ఘటనలూ ఉన్నాయి.
» 2023లో నకిరేకల్ మండలానికి చెందిన ఓ విద్యార్థి గురుకుల పరీక్ష రాసేందుకు మిర్యాలగూడకు వచ్చి వెళ్తూ సెల్ఫీ కోసం సాగర్‌కాల్వ వంతెన వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు తండ్రి, కొడుకూ జారి పడి గల్లంతయ్యారు.
» దామరచర్ల మండలంలో పోస్టల్ డిపార్ట్‌మెంటులో పనిచేస్తున్న ఓఉద్యోగి కుటుంబ తగాదాల కారణంగా 2024లో కాల్వలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.
» బుగ్గబావిగూడెం గ్రామంలో తన బంధువు ఇంట్లో జరిగిన పెళ్లికి వచ్చిన ఓ యువతి దుస్తులు ఉతికేందుకు సాగర్‌కాల్వలోకి వచ్చి గల్లంతైంది. అయితే కాల్వలో నీటి ప్రవాహాన్ని అంచనా వేయలేక ఈత వస్తుందన్న ధైర్యంతో కాల్వలోకి దిగి ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు.

● ఆహ్లాదానికి ఆకర్షితులై..

సాగర్ ఎడమకాల్వలో కృష్ణమ్మ పరవళ్లు చూపరులకు ఆహ్లాదాన్ని పంచుతుంటే.. సరదాగా ఈత కోసం వెళ్లిన కొందరు జల ప్రవాహంలో గల్లంతై మృత్యు ఒడిలోకి చేరుతున్నారు. ఏటా కాల్వలో గల్లంతైన కేసులు పదుల సంఖ్యలో నమోదవుతున్నాయి. మృత్యువు అంచున ఈదుతున్నామన్న ధ్యాసనే మరిచిపోతున్న వైనం విషాదాన్ని మిగులుస్తోంది. రాష్ట్రంలోని నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాలను సశ్యశామలం చేస్తూ ఏపీ రాష్ట్రం కృష్ణా జిల్లావరకు ప్రవహిస్తోంది. సాగర్ ఎడమకాల్వ కట్టలపై ప్రజా అవసరాల వంతెనలు నిర్మించి కాల్వలోకి దిగేందుకు మెట్లను కూడా ఏర్పాటుచేశారు. ఆయా ప్రదేశాల్లో స్థానికులు, స్థానికేతరులు ఈత కోసం కాల్వలోకి దిగుతుండగా, మరికొందరు సెల్ఫీమోజుతో ప్రమాదం అంచుకు చేరువవుతున్నారు. అద్దంకి-నార్కట్‌పల్లి, భీమారం- సూర్యాపేట, దాసారం-సూర్యాపేట, కోదాడ-మునగాల తదితర ప్రధాన రహదారులపై బాటసారులు, లారీ డ్రైవర్, క్లీనర్లు స్నానాలు చేసేందుకు సాగర్ కాల్వలోకి దిగుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో ప్రమాదవశాత్తు కాల్వలోకి జారిపడి గల్లంతైన ఘటనలు చోటుచేసుకున్నాయి. అందులో కొందరు స్థానికులుంటే, మరికొందరు ఇతర ప్రాంతాలు, రాష్ట్రాలకు చెందినవారు సైతం ఉన్నారు.

డేంజర్ జోన్‌గా వేములపల్లి

అద్దంకి-నార్కట్‌పల్లి ప్రధాన రహదారిపై నిత్యం వేలాది వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. వివిధ రాష్ట్రాల వారు ఈ రహదారి నుంచే వెళ్తుంటారు. వేములపల్లికి చేరుకోగానే వందల కిలోమీటర్ల దూరం నుంచి వాహనాలు నడుపుతూ ప్రయాణం సాగించిన లారీ చోదకులు కాసింత సరదాగా సేద తీరేందుకు ఇష్టపడుతున్నారు. తమ వాహనాలను కాల్వ కట్టలపై, రోడ్డుకిరువైపులా నిలిపి స్నానాలు చేస్తుంటారు. వేములపల్లి వంతెన సమీపంలో కాల్వలో నీటి ప్రవాహం ఉధృతంగా ఉంటుంది. వంతెనకిరువైపుల కాల్వలోకి దిగేందుకు మెట్లను ఏర్పాటు చేయడంతో స్నానాల కోసం వెళ్లేందుకు సులువుగా ఉంటుంది. దీంతో ఈ ప్రాంతంలో దిగి, ప్రమాదాలకు గురవుతున్నారు.


పోలీసులకు తలకుమించిన భారం

గల్లంతైన వారి ఆచూకీ తెలుసుకునేందుకు వచ్చే ఫిర్యాదులను పరిష్కరించడంలోనూ పోలీసులు తర్జనభర్జన పడుతున్నారు. స్టేషన్ పరిధిని నిర్ధారించుకున్నాకే ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. గల్లంతైన వ్యక్తి మృతదేహాన్ని వెతికి, వెలికితీసి పోస్టుమార్టం పూర్తిచేసే తంతు భారంగా మారుతున్న నేపథ్యంలో పోలీసులు స్టేషన్ పరిధి నిర్ధారించుకొని రంగంలోకి దిగుతున్న క్రమంలో కొన్ని ఒత్తిళ్లను సైతం ఎదుర్కోవాల్సి వస్తోంది. అయితే సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోనే అత్యధికంగా గల్లంతైన వ్యక్తుల మృతదేహాలు లభ్యమవుతుంటాయి. సాగర్ కాల్వ ఎగువ భాగంలో ఉన్న మిర్యాలగూడ, వేములపల్లి, త్రిపురారం, నిడమనూరు, అనుముల మండలాల్లో గల్లంతైన వ్యక్తుల మృతదేహాలు ఎక్కువశాతం ఈ మండల పరిధిలోని పొనుగోడు రిజర్వాయర్‌లోనే లభ్యమవుతున్న నేపథ్యంలో ఆ మండల పోలీసులు ఎక్కువ రిస్క్‌లో పడుతూ, కొన్ని సందర్భాల్లో అసహనానికి గురవుతున్నారు. అయితే నీటి ప్రమాదం జరిగిన సందర్భాల్లో ప్రవాహాన్ని నిలిపివేయడం కష్ట సాధ్యమని ప్రాజెక్టు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుత పరిస్థితిలో కృష్ణాబేసిన్ నుంచి దాదాపు 2.57లక్షల క్యూసెక్కుల వరదనీరు నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి వచ్చి చేరుతోంది. దీంతో సాగర్ కుడి కాల్వలకు 8,604 క్యూసెక్కులు, ఎడమ కాల్వలకు 7,684 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండగా, ప్రాజెక్టు పైనుంచి వస్తున్న వరదను పరిగణించి 2.21లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ కృష్ణానదికి వదులుతున్నారు. దీంతో పులిచింతల ప్రాజెక్టు సైతం నిండుకుండలా మారి కృష్ణాబ్యారేజీ వైపు నదిప్రవాహం ఉధృతంగా సాగుతోంది. ఈ దశలో కాల్వలకు నీటిని నిలిపివేయాలంటే ఎంతో ప్రయాసతో కూడిన సమస్య కావడంతో అది సాధ్యపడదని, ప్రమాద తీవ్రత బట్టి మాత్రమే అధికారులు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అందుకు ప్రాజెక్టు సీఈ మొదలుకొని ద్వితీయ శ్రేణి అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది వరకు చెమటోడ్చాల్సి వస్తుందని అధికారులు చెబుతున్నారు. ప్రమాదకర స్థాయిలో నీటి ప్రవాహం ఉండే ప్రదేశాల్లో కాల్వలోకి వెళ్లి ప్రాణాలు కోల్పోవద్దని ప్రజలను హెచ్చరిస్తున్నారు.

నీటి ప్రవాహాన్ని అంచనా వేయలేక..

స్విమ్మింగ్‌పూల్, ఊటబావుల్లో ఈత నేర్చుకున్న వారంతా ఈదడం వస్తుందన్న ధైర్యంతో కాల్వలోకి దిగి నీటి ప్రవాహాన్ని ఈదలేక గల్లంతవుతున్నారు. ఇలాంటి ఘటనలకు తోడు అనారోగ్యం, కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక మరికొందరు ఆత్మహత్య చేసుకునేందుకు ఈ ప్రాంతాన్ని ఎంచుకుంటున్న నేపథ్యంలో కేసుల సంఖ్య సైతం పెరుగుతోంది. మిర్యాలగూడ పట్టణానికి చేరువలో ఉండడం, మద్యం దుకాణం సైతం సాగర్ కాల్వకు సమీపంలోనే ఏర్పాటు చేయడంతో యువత మద్యం మత్తు కోసం వచ్చి, ఆ తర్వాత సరదాకోసం కాల్వలోకి వెళ్లి ఈత కొట్టడం, సెల్ఫీలు దిగడం వంటివి చేస్తూ మృత్యు ఒడిలోకి జారుకుంటున్నారు. ఇదే తరహాలో కాల్వ పరివాహక ప్రాంతాల్లోనూ ప్రమాదకరమైన పరిస్థితులు నెలకొన్నాయి. అయినా ఆయా ప్రాంతాల్లో ప్రమాద, హెచ్చరిక బోర్డులు, రక్షణ చర్యలు చేపట్టడంలో ఎన్నెస్పీ అధికారులు, పోలీసులు విఫలమవుతున్నారు.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి



ప్రమాదకరస్థాయిలో నీటి ప్రవాహం జరిగే ప్రాంతాలను అధికారులు గుర్తించి హెచ్చరికబోర్డులు ఏర్పాటు చేయాలి. అనవసరమైన ప్రాంతాల్లో కాల్వలోకి దిగేందుకు నిర్మించిన మెట్లను బ్లాక్ చేయాలి. తల్లిదండ్రులు పిల్లలకు ఈత నేర్పించాలి.

– చౌగాని భిక్షంగౌడ్, మాజీ సర్పంచ్, తక్కెళ్లపాడు

బ్లాక్‌స్పాట్లు గుర్తించి పెట్రోలింగ్ నిర్వహిస్తాం



సాగర్‌కాల్వ కట్టలపై ప్రమాదకరమైన ప్రదేశాలను గుర్తించి సైన్‌బోర్డులు ఏర్పాటు చేసి కాల్వ కట్టల వంతెనలు, మెట్ల ప్రదేశాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తాం. ఈత, సెల్ఫీలను నిషేదిస్తూ సాగర్‌కాల్వ పరిసరా గ్రామాల ప్రజలకు కౌన్సిలింగ్ చేస్తాం

– రాజశేఖర్‌రాజు, డీఎస్పీ, మిర్యాలగూడ

కృష్ణమ్మ ఉరకలు.. పర్యాటకుల కేరింతలు


● సాగర్ 26 గేట్ల నుంచి కొనసాగుతున్న నీటి విడుదల ● ఎగువ నుంచి వచ్చిన వరదను వచ్చినట్లుగా దిగువకు..


సాగర్ క్రస్ట్‌గేట్ల నుంచి కృష్ణమ్మ ప్రవాహం

నాగార్జునసాగర్, ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్‌గేట్ల ద్వారా గత నాలుగు రోజులుగా నీటి విడుదల కొనసాగుతోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వచ్చిన వరద వచ్చినట్లుగా దిగువకు విడుదల చేస్తుండగా, పర్యాటకులు కేరింతలు వేస్తున్నారు. సాగర్‌కు ఎగువ నుంచి 2,57,342 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను జూలై 29వ తేదీన ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. నాలుగు రోజులుగా 26 క్రస్ట్ గేట్ల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నాలుగు రోజుల్లో 54 టీఎంసీల నీటిని దిగువకు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 590 అడుగులు(312.0450టీఎంసీలు)కాగా శుక్రవారం సాయంత్రానికి 585.20అడుగులుగా(298.0120టీఎంసీలు) నమోదైంది. సాగర్ నుంచి కుడి కాలువ ద్వారా 8,604 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7,684 క్యూసెక్కులు, ఎస్‌ఎల్‌బీసీ ద్వారా 1,800 క్యూసెక్కులు, వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 29,191 క్యూసెక్కులు, 26 క్రస్ట్ గేట్ల నుంచి 2,09,966 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువనుంచి 2,57,545 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా, అంతే మొత్తాన్ని విడుదల చేస్తున్నారు.

పులిచింతలకు కొనసాగుతున్న వరద

చింతలపాలెం, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలంలో పులిచింతల ప్రాజెక్టుకు వరద కొనసాగుతుంది. నాగార్జునసాగర్ గేట్లు ఎత్తడంతో 2,12,271 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వస్తోంది. విద్యుత్ ఉత్పాదక ద్వారా 17వేలు, ఎనిమిది గేట్లు మూడు మీటర్లు ఎత్తి 1,88,278 క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులు ఉండగా, ప్రస్తుతం నీటిమట్టం 171.4546 అడుగులు కాగా 40.4448 టీఎంసీల నిల్వ ఉంది. ప్రాజెక్టులోకి వచ్చిన వరదలు వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు.


పులిచింతల నుంచి దిగువకు ప్రవహిస్తున్న కృష్ణమ్మ

పడిపోతున్న మూసీ నీటిమట్టం

కేతేపల్లి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): మూసీ ప్రాజెక్టుకు వస్తున్న ఇన్‌ఫ్లోకు మించి అవుట్‌ఫ్లో ఉండడంతో ప్రాజెక్టు నీటిమట్టం క్రమంగా తగ్గుముఖం పడుతోంది. మూసీ ప్రాజెక్టుకు గత వేసవిలో సైతం వరద కొనసాగడంతో ఏప్రిల్ రెండో వారం వరకు ఆయకట్టులో యాసంగి పంటలకు నీటి విడుదల నిలిపివేశారు. అప్పటికి 628 అడుగులకు పడిపోయిన ప్రాజెక్టు నీటిమట్టం వానాకాల సీజన్ ప్రారంభమయ్యే నాటికి 12 అడుగుల మేర పెరిగి 640 అడుగులకు చేరింది. ఆ తర్వాత మే చివర్లో, జూన్ రెండో వారంలో హైదరాబాద్ నగరంతోపాటు ఎగువ మూసీ నది పరివాహక ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో ప్రాజెక్టు ఇటీవల 643.50 అడుగుల గరిష్ఠ నీటిమట్టానికి చేరింది. దీంతో అధికారులు గత నెల 18న ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ఆయకట్టుకు వానాకాలం సాగునీటిని విడుదల చేయడంతో పాటు గత నెల 20న ప్రాజెక్టు రెండు క్రస్టుగేట్లు ఎత్తి వరద నీటిని దిగువ మూసీకి విడుదల చేశారు.

ఈ క్రమంలో గత నాలుగైదు రోజులుగా ఎగువ పరివాహక ప్రాంతాల్లో వర్షాలు లేకపోవడంతో ఇన్‌ఫ్లో తగ్గిపోయింది. మరోవైపు ఆయకట్టుకు వానాకాలం సాగునీటి విడుదల కొనసాగుతుండడంతో ప్రాజెక్టు నీటిమట్టం క్రమంగా తగ్గిపోతూ వస్తుంది. 645అడుగులు (4.46టీఎంసీలు)పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం గల మూసీ ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 642.93అడుగులు (3.92టీఎంసీలు)గా ఉంది. ప్రాజెక్టుకు ఎగువ నుంచి 389.92 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా కుడి, ఎడమ కాల్వలకు 594క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది.

ఉద్యోగులు బాధ్యతగా వ్యవహరించాలి


ఉద్యోగులను సన్మానిస్తున్న ఆర్‌ఎం జాన్‌రెడ్డి

నల్లగొండ రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : ఆర్‌టీసీ ఉద్యోగులు బాధ్యతగా పని చేసి, సంస్థ అభివృద్ధికి పాటుపడాలని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కే.జాన్‌రెడ్డి అన్నారు. నల్లగొండలో ఏర్పాటు చేసిన రీజియన్ స్థాయి ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన ప్రగతి చక్ర అవార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ రీజియన్ పరిధిలోని 7 డిపోల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 28 మంది ఉద్యోగులకు పురస్కారాలు అందించి, వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డు గ్రహీతలను స్ఫూర్తిగా తీసుకుని, ఇతర ఉద్యోగులు కూడా అవార్డులు పొందే విధంగా కృషి చేయాలని అన్నారు. శ్రావణ మాసం, రాఖీ పండుగల సందర్భంగా అత్యధికంగా ఆదాయం సంపాదించి ఆదర్శంగా నిలవాలని సూచించారు. నల్లగొండ రీజియన్ పరిధిలో 7డిపోల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 28మంది డ్రైవర్, కండక్టర్లు, టిమ్ము డ్రైవర్లు, ప్రైవేటు బస్సు డ్రైవర్లు మెకానికులు, శ్రామికులు, ఆర్టిజన్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్‌ఎం లు, డీఎం లు, సూపర్‌వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

దేవరకొండ : దేవరకొండ ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న 15 మందికి ప్రగతిచక్ర అవార్డులను అందజేసినట్లు దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ తల్లాడ రమేష్‌బాబు తెలిపారు. అవార్డులు అందుకున్నవారిలో కండాక్టర్‌లు టీఎస్ రెడ్డి, జావిద్ అలీ, హజరొద్దిన్, ఆర్.శ్రీనివాసులు, కె.బాలు, రేవంత్‌రావు, డ్రైవర్లు వివిరెడ్డి, నగేష్, టీం డ్రైవర్లు వివి.రెడ్డి, రమేష్, మల్లయ్య, ఎయిర్‌బస్సు డ్రైవర్‌లు శివారెడ్డి, ఖాదర్‌పాష, మెకానిక్ రాజేందర్‌గౌడ్, శ్రామిక్ వి.రాజశేఖర్ ఉన్నారు.

15లోపు ఉద్యోగాలు, పరిహారం

● యాదాద్రి థర్మల్ భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం
● ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క


టౌన్‌షిప్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి, మంత్రులు లక్ష్మణ్, ఉత్తమ్, భట్టి, కోమటిరెడ్డి తదితరులు

దామరచర్ల, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది ఆగస్టు 15లోపు పరిశ్రమ ఏర్పాటు కోసం భూములు కోల్పోయిన బాధితులకు ఉద్యోగాలు, పరిహారం అందిస్తామని ఉప ముఖ్యమంత్రి, ఇందనశాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. శుక్రవారం నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం శివారులోని యాదాద్రి థర్మల్ విద్యుత్ పరిశ్రమలోని యూనిట్-1 విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం, ఉద్యోగుల ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ పనులకు రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రోడ్లు భవనాలు, సినిమా టోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటొరెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పూర్తిస్థాయిలో అనుమతులు తీసుకోకపోవడంతోపాటు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం మూలంగా రెండు సంవత్సరాలు పరిశ్రమ నిర్మాణ పనులు స్తంభించడంతో కోట్లాది రూపాయల భారం ప్రజలపై పడిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటు తరువాత యుద్ధ ప్రాతిపదికన పర్యావరణ అనుమతులపై సమీక్షలు నిర్వహించి రెండు నెలల వ్యవధిలోనే పూర్తిస్థాయి పర్యావరణ అనుమతులు పొంది పనులను వేగవంతం చేశామన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరన్నర కాలం వ్యవధిలోనే రెండు యూనిట్ల ద్వారా 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించి, జాతికి అంకితం చేశామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటొరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌లు నిరంతరం వారి సహకారంతో పరిశ్రమ నిర్మాణ పనులు వేగవంతం కావడానికి దోహదం జరిగిందన్నారు. పరిశ్రమలో ఇంటర్నేషనల్ స్థాయి ప్రామాణికాలతో పాఠశాలను ఏర్పాటు చేసి ఈ ప్రాంత విద్యార్థులకు మంచి విద్యను అందించడంతోపాటు ఆస్పత్రిని ఏర్పాటు చేసి నాణ్యమైన వైద్యాన్ని అందిస్తామన్నారు. గత ప్రభుత్వం భూములు కోల్పోయిన వారికి పరిహారం అందించకపోవడంతో తమ ప్రభుత్వం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి ఉద్యోగ కల్పన, పునరావాసం కల్పిస్తామన్నారు. పులిచింతల ప్రాజెక్టు పరిధిలో ముంపునకు గురైన చిట్యాల రైతులకు సైతం న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. భారీ వాహనాలు, బూడిద వంటి రవాణా వాహనాల కారణంగా రోడ్లు దెబ్బతిన్నాయని తమ దృష్టికి తీసుకొచ్చారని, నూతన రోడ్డు నిర్మాణానికి తక్షణమే భూసేకరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

పూర్తి స్థాయిలో న్యాయం: మంత్రి ఉత్తమ్

భూములు కోల్పోయిన బాధితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ద్వారా ఉద్యోగ కల్పన, పరిహారం పూర్తిస్థాయిలో చెల్లించి వారికి న్యాయం చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. తాను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో విష్ణుపురం డబుల్ రైల్వేలైన్ మంజూరు అయ్యిందని, అయితే ఇప్పటివరకు పనులు పూర్తి కాలేదని, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. 93కిలోమీటర్ల డబుల్ రైల్వే లైన్ పనులకు సరైన నిధులు విడుదల కాకపోవడంతో పనుల్లో జాప్యం జరుగుతోందన్నారు. త్వరితగతిన థర్మల్ పరిశ్రమ పనులను పూర్తి చేసి 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని జాతికి అంకితం చేయనున్నట్లు ఆయన తెలిపారు.


మొక్కను నాటుతున్న మంత్రులు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

రహదారుల నిర్మాణానికి నిధులు: మంత్రి కోమటిరెడ్డి

పరిశ్రమకు సరుకు రవాణా కోసం నూతన రహదారి నిర్మాణం కోసం రూ.280కోట్ల నిధులు మంజూరు చేసినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటొరెడ్డి తెలిపారు. పరిశ్రమలో భూములు కోల్పోయిన ప్రతీ కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఆయన తెలిపారు.

పాఠశాల, ఆస్పత్రి ఏర్పాటుకు చర్యలు: నవీన్‌మిట్టల్

యాదాద్రి థర్మల్ విద్యుత్ పరిశ్రమలో పాఠశాల, ఆస్పత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని రాష్ట్ర ఇందనశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో సీఎస్ఆర్ కింద నిధులు విడుదల చేశామని, ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.10కోట్ల నిధులు విడుదలయ్యాయని తెలిపారు. వైటీపీఎస్‌లోని అన్ని విభాగాల్లో లాగ్‌బుక్స్ ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా చేయాలని, ప్రతీ ఉద్యోగి కార్డ్‌తోనే యాక్సెస్ కావాలని సూచించారు. అనంతరం జెన్‌కో సీఎండి డాక్టర్ హరీస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశ్రమ ప్రస్తుత పరిస్థితిని వివరించారు. మిగిలిన 3యూనిట్ల పనుల పురోగతిని, కంట్రోల్ యూనిట్లు, రైల్వే లైన్ తదితర పనుల పురోగతిపై ఆయన మంత్రులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో మంత్రుల వెంట స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు కెతావత్ శంకర్‌నాయక్, నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్, హైడల్ డైరెక్టర్ బాలరాజు, కోడైరెక్టర్ నాగయ్య, థర్మల్ డైరెక్టర్ వై.రాజశేఖర్‌రెడ్డి, జెన్‌కో సివిల్ డైరెక్టర్ అజయ్, జెన్‌కో హెచ్‌ఆర్ డైరెక్టర్ కుమార్‌రాజు, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో యాద'గిరి' ప్రదక్షిణ

యాదగిరిగుట్ట, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్ర వేడుకల్లో భాగంగా భక్తులు శుక్రవారం సామూహిక గిరి ప్రదక్షిణ చేపట్టారు. వేకువజామున 3 గంటల నుంచి మధ్యాహ్నం స్వామివారి ఆరగింపు సమయం వరకు సుమారు 15వేల మంది భక్తులు ప్రదక్షిణ పూర్తి చేసుకున్నారు. వైకుంఠద్వారం కూడలి మూడు వైపుల రోడ్లు వాహనాలతో నిండిపోయాయి. తెల్లవారుజామున 5.30 గంటలకు వేదమంత్ర పఠనాలు, ఆస్థాన విద్వాంసుల మంగళవాయిద్యాల నడుమ వైకుంఠద్వారం వద్ద భక్తుల నమోనారసింహ ధ్వనుల నడుమ ఆలయ డీఈవో దోర్బల భాస్కరశర్మ గిరి ప్రదక్షిణను ప్రారంభించారు. కొండచుట్టూ రెండున్నర కిలోమీటర్లు భజనలు, కీర్తనలతో సుమారు 45నిమిషాల్లో ప్రదక్షిణ చేశారు. కాగా, స్వామి జన్మనక్షత్రం సందర్భంగా ఆలయంలో వేకువజామున అర్చకులు స్వాతి నక్షత్ర పూజలు చేశారు. ఆలయ ముఖ మండపంలో 108 కలశాలపై కొబ్బరికాయలు పేర్చి, వాటిపై నూతన వస్త్రాలు కప్పి అందులో పవిత్ర నదీ జలాలు, పంచామృతాలు నింపి పంచసూక్త పఠనాలతో హోమం చేపట్టారు. కొండ కింద కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించి కొంతమంది భక్తులు కొండపైన విష్ణు పుష్కరిణి, లక్ష్మీపుష్కరిణిలో పుణ్య స్నానాలు, సత్యదేవుని వ్రతాలు ఆచరించి స్వామి వారి దర్శన అనంతరం అన్నదాన ప్రసాదం స్వీకరించారు.



శాలిగౌరారం ఏపీఎంగా శంకర్ బాధ్యతలు

శాలిగౌరారం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండల మహిళా సమాఖ్య ఏపీఎంగా పోలేపల్లి శంకర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ ఏపీఎం గా పనిచేసిన ధర్నెబోయిన రాములు కట్టంగూర్ మండలానికి బదిలీ పై వెళ్లారు.

చిన్నారులకు పలకలు అందజేత

మునుగోడు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-2లో ప్రీ స్కూల్ చిన్నారులకు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు సొంత ఖర్చులతో పలకలను శుక్రవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షకురాలు శివేష, టీచర్ పద్మ, ఆయా, ప్రీ స్కూల్ చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ తెరపైకి అమ్మనబోలు మండలం

» నేడు ముఖ్య నాయకులతో సమావేశం » ఈ నెల 5 నుంచి రిలే దీక్షలు ?

(ఆంధ్రజ్యోతి-నార్కట్‌పల్లి): మండలంలోని అమ్మనబోలును కొత్త మం డలంగా ప్రకటించాలని మలిదశ ఉద్యమం మళ్లీ మొ దలు కానున్నట్లు తెలుస్తుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు 200 రోజుల పాటు రిలే దీక్షలు చేయగా 'మెరుపుతీగలా వచ్చి మాయమైంది. గతంలో దీక్షలు చేసిన మండల సాధన సమితి వేదిక ఇప్పు డు కూడా అదే వేదికగా రాజకీయాలకు అతీతం గా రెండో దశ ఉద్యమానికి సిద్ధం కావాలని గ్రామస్తులు సిద్ధమవుతున్నారు. నేడు(శనివారం) ఈ అంశంపై అ మ్మనబోలులో కీలక సమావేశం నిర్వహించి ఆగస్టు 5 వ తేదీ నుంచి రిలేదీక్షలు చేపట్టేలా కార్యాచరణ రూ పొందించాలని నిర్ణయించనున్నట్లు సమాచారం. అయితే ఈ మలిదశ ఉద్యమానికి అధికార కాంగ్రెస్‌కు చెందిన కేడర్ అందరూ కాకపోయినా కొందరైనా మం డల సాధన సమితి ఆధ్వర్యంలో పునఃప్రారంభించే మండల సాధన ఉద్యమ పిలుపుకు గొంతు కలపనున్నట్లు తెలుస్తుంది. స్థానిక ఎన్నికలకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో అమ్మనబోలు మం డల ప్రకటన వాదాన్ని వినిపించేందుకు ఇది సరైన సమయంగా భావిస్తున్నారు.



200 రోజుల పాటు రిలేదీక్షలు..

అమ్మనబోలును మండలంగా ప్రకటించాలనే మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ నేత బద్దం వరలక్ష్మీరాంరెడ్డి, కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు కొంపల్లి సైదులు ఆధ్వర్యంలో సుమారు 200 రోజుల పాటు రిలే దీక్షలను చేశారు. వీరికి అన్ని పార్టీలు కూడా అప్పట్లో మద్దతిచ్చాయి. అమ్మనబోలు మండలంగా ఏర్పాటైతే అందులో చేరేందుకు తొలుత ఆసక్తి చూపిన 13 గ్రా మాల ప్రజలు, ప్రజాప్రతినిధులతో దీక్షలు కొనసాగి ప్రభుత్వానికి తమ డిమాండ్‌ను వివిధ రూపాల్లో బలంగా తెలియజెప్పారు. మండల ఏర్పాటుకు ఇదే మండలానికి చెందిన జడ్పీ మాజీ చైర్మన్ బండా నరే ందర్ రెడ్డి, ప్రస్తుత మీడియా అకాడమీ చైర్మన్ కల్మెకొలను శ్రీనివాస్‌రెడ్డి కూడా తోడ్పాటు అందించడంతో చిరుమర్తి విజ్ఞప్తి మేరకు అప్పటి మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి చొరవతో 5 రెవెన్యూ గ్రామాలు అమ్మనబోలు, కుంకుడుపాముల, తుర్కపల్లి, సూరారం, ఉప్పలంచ (పల్లెపహాడ్, బెండల్‌పహాడ్, రామాంజపురం గ్రామాలు)తో కూడిన నూతన మండల ఏర్పాటుకు 27- 09 -2023న ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేశారు. యితే నోటిఫికేషన్ జారీ తేదీ నాటి నుంచి 15 రోజుల్లోగా అభ్యంతరాలు చెప్పాలనే నిబంధన ఉండగా అది ముగిసేలోగానే అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలై ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో మండల ఏర్పాటు ప్రక్రియకు బ్రేక్ పడింది. అనంతరం పరిణా మాలతో అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో కాం గ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో మండల ఏర్పాటు చర్చ సద్దుమణిగింది.

మళ్లీ ఉద్యమం చేస్తాం



అమ్మనబోలును మండలంగా ఏర్పాటు చేసే వాదంపై రాజకీయాలకు అతీతంగా మండల సాధన సమితి వేదికగానే మళ్లీ ఉద్యమం చేస్తాం. ఇందుకు గాను నేడు (శనివారం)ముఖ్య నాయకులతో సమావేశమై కార్యాచరణకు ప్రణాళిక రూపొందిస్తాం. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మా వాదాన్ని పాలకులకు బలంగా వినిపిస్తాం. ప్రజల మనోభావాలను గౌరవిస్తూ అమ్మనబోలును నూతన మండల ఏర్పాటుపై ఎమ్మెల్యే వేముల వీరేశం చొరవ చూపాలి. కాంగ్రెస్ శ్రేణులు కూడా రాజకీయాలకు అతీతంగా ఒత్తిడి తేవాలి. ఆగస్టు 5 నుంచి రిలే దీక్షలు చేస్తాం.

-గిరి, మండల సాధన సమితి సభ్యుడు

కాంగ్రెస్ హామీ నెరవేర్చేనా?:

గత అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో అమ్మనబోలు మండల ఏర్పాటు అంశం అన్ని ప్రధాన పార్టీలకు రాజకీయ ప్రచారాస్త్రంగా మారింది. ఎన్నికల కోడ్ అమల్లోకి రాకపోతే కొత్త మండలంగా అమ్మనబో లు ఏర్పాటయ్యేదని మళ్లీ గెలిచి అధికారంలోకి రాగానే గెజిట్ విడుదల చేస్తామని బీఆర్ఎస్ నేతలు ప్రకటించారు. అదే సమయంలో కాంగ్రెస్ నేతలు కూ డా అమ్మనబోలు మండల ఏర్పాటుపై బీఆర్ఎస్ చిత్తశుద్ధి ని శంకించారు. ఎన్నికలు సమీపిస్తున్నాయని తెలిసి కూడా ఈ ప్రక్రియను ముందే ఎందుకు చేయలేకపోయిందని నోటిఫికేషన్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే బీఆర్ఎస్ నేతలు ఆడిన డ్రామాలో భాగమని ప్రస్తుత ఎమ్మెల్యే వేముల వీరే శం తన ఎన్నికల ప్రచార సభల్లో ఆరోపించారు. తాను గెలిచి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అమ్మనబోలు నూతన మండలాన్ని ఏర్పాటు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

వ్యసనాలకు దూరంగా ఉండాలి: డీఎస్పీ

నల్లగొండ క్రైం, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలని డీఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని సాగర్ ఎక్స్ రోడ్‌లో గల శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు పీహెచ్. యాదయ్య, వై. శ్రీనివాస్‌రెడ్డి, జి. త్రిమూర్తి, నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

కాశమ్మకు మాజీ ఎమ్మెల్యే కంచర్ల పరామర్శ



కాశమ్మను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రావెళ్ల కాశమ్మ కుమారుడు శ్రీనివాస్ ఇటీవల మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి శుక్రవారం ఆయన కాశమ్మ ఇంటికి వెళ్లి ఆమె పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, నాయకులు అభిమన్యు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి, రేగట్టె మహేందర్ రెడ్డి, రాజు, ప్రసాద్ ఉన్నారు.

నరసింహస్వామికి పంచామృతాభిషేకం

నార్కట్‌పల్లి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసం శుక్రవారం పురస్కరించుకుని మండలంలోని శాపల్లి కమలాద్రి కొండపై వేంచేసిఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామిఅమ్మవార్లకు పంచామృతాభిషేకాలను నిర్వహించారు. శాపల్లి గ్రామానికి చెందిన భక్తుడు అక్కెనపల్లి లక్ష్మయ్య నాగమణి దంపతులు దాతలుగా ఆలయ అనువంశిక అర్చకుడు కారంపూడి నర్సింహాచార్యులు, రమణాచార్య పంచామృతాభిషేకాలను భక్తుల నర్సింహ నామస్మరణల స్వామివారిని అభిషేకించారు.

సింగారంలో రేషన్ కార్డుల పంపిణీ



సింగారంలో రేషన్ కార్డులను పంపిణీలో పాల్గొన్న నాయకులు

మునుగోడు రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సింగారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు శుక్రవారం రేషన్ కార్డులు అందజేశారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కెగీత, చండూర్ మార్కెట్ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, మాజీ సర్పంచులు పోగుల జానకీప్రకాష్, జిల్లా లక్ష్మమ్మ వెంకటేష్, ఉప్పునూతల రమేష్, గుర్రాల పరమేష్, మాజీ ఉపసర్పంచ్ జంగం రాములు, గ్రామ పెద్దలు కుంభం భూపాల్ రెడ్డి, దేశెట్టి భద్రయ్య, సోమగాని రమేష్, పిట్టల రఘు, కుంభం సురేందర్ రెడ్డి, కారింగు అనిల్, జంగం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో విజయ్‌భాస్కర్

మునుగోడు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన అందించి ప్రయోజకులుగా తీర్చిదిద్ది వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు ఇచ్చిన భరోసా నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఎంపీడీవో ఎం. విజయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం మునుగోడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)లో శుక్రవారం ఉదయం సమయంలో నిర్వహించిన అసెంబ్లీలో హాజరయ్యారు. పాఠశాలలో ప్రత్యేకంగా నిర్వహించే యోగా, భరత నాట్యం, స్పోకెన్ ఇంగ్లిష్‌పై శిక్షణ ఇప్పించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. . ఆయన వెంట ఎంపీవో మహ్మద్ అథర్ పర్వేజ్, పాఠశాల హెచ్ఎం బిక్షం గౌడ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

మర్రిగూడ, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు రామదాస్ శ్రీనివాస్, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ అన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మండలం కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో నిర్మిస్తున్న అదనపు తరగతుల గదులు నిర్మిస్తున్నందున నాయకులు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అన్నిస్థానాలు కైవసం చేసుకుంటుందరన్నారు. సమావేశంలో రాపోలు యాదగిరి, మేతరి యాదయ్య, వెన్నమనేని రవీందర్‌రావు, వెంకటంపేట బాలయ్య, మల్లేష్, వెంకటేష్, తీరిపంగ శ్రీనివాస్, మాస నీలిమాచంద్రశేఖర్, శ్రీశైలం, జంగయ్య, లక్ష్మీప్రసన్న, అజీజ్ రెడ్డి ఉన్నారు.

తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

మునుగోడు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మునుగోడులోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా తల్లి పాల ప్రాధాన్యతపై తల్లులకు అవగాన కల్పించారు. ఊకొండి అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అక్షరభ్యాసం చేయించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీపీఎస్ హెచ్ఎం భద్రయ్య, టీచర్లు ఎన్. సుమలత, జె. లింగమ్మ, ఉమారాణి, ఆయా కేంద్రాల ఆయాలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కాచం కృష్ణమూర్తికి ఘన నివాళి

గట్టుప్పల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): తూయుధ పోరాట యోధుడు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి అలియాస్ రాగన్నకు వర్ధంతి సందర్భంగా సీపీఎం ప్రజా సంఘాల నాయకులు మండల కేంద్రంలో టౌన్ శాఖ పక్షాన విప్లవ జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో చేనేత నాయకులు కర్నాటి వెంకటేశం, కర్నాటి యాదగిరి, రైతు సంఘం నాయకులు, మునుకు బుచ్చిరెడ్డి, సీఐటీయు నాయకులు ఖమ్మం రాములు, పసుపుల చెన్నయ్య, దుబ్బాక శంకరయ్య, ఖమ్మం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజారంజక పాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ప్రజారంజక పాలన ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే మం దుల సామేల్ అన్నారు. స్థానిక ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఆయన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అంతకు ముందు, రామాంజపురం, కొత్తపల్లి, తక్కళ్లపహాడ్, జాలోనిగూడెం, అంబారిపేట గ్రామాల్లో సీసీ రోడ్లు ప్రారంభించారు. అంబారిపేటలో నూతన గ్రామపంచాయతీ భవ నానికి శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ఎమ్మెల్యే సామేల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని తమ ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు, సన్నబియ్యం అందజేస్తున్నామన్నారు. ప్రజలకు ఏమి కావాలో తెలుసుకొని వారి మనోభావాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. కార్యక్రమంలో నల్లగొండ ఆర్డీవో యానాల అశోక్ రెడ్డి, తహసీల్దార్ జమీరుద్దీన్, ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, పీఆర్‌డీఈ కొండయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, సుధాకర్, మార్కెట్ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, వైస్ చైర్మన్ నరిగె నర్సింహ, డీటీ వర ప్రసాద్, పీఆర్‌ఏఈ భరత్ చంద్ర, ఆర్‌ఐ లు అజారుద్దీన్, రఫీ, నాయకులు షేక్ ఇంతియాజ్ అహ్మద్, బండపల్లి కొమరయ్య గౌడ్, చింత ధనుంజయ్, కట్టంగూరి సురేందర్ రెడ్డి, నోముల జనార్దన్ పాల్గొన్నారు.

చేనేత భరోసా అందరికీ ఇవ్వాలి



ఎమ్మెల్యే వీరేశానికి వినతిపత్రం అందజేస్తున్న చేనేత సంఘం నాయకులు

నల్లగొండ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): జియోట్యాగ్ కలిగిన చేనేత కార్మికులందరికీ చేనేత భరోసా ఇవ్వాలని చేనేత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. త్వరలో జరిగే అసెంబ్లీ సమమావేశంలో కార్మికుల సమస్యలను ప్రతిపాదించాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయలు తక్షణమే రుణమాఫీ చేయాలన్నారు. చేనేత వృత్తి రక్షణ, వృత్తిదారుల సంక్షేమం కోసం జియోట్యాగ్ వేసిన ప్రతి మగ్గానికి ఎలాంటి షరతులు లేకుండా చేనేత కార్మికుడికి, అనుబంధ వృత్తుల కార్మికులకు చేనే త భరోసా అమలు చేయాలన్నారు. అదేవిధంగా జియోట్యాగ్ లేని మగ్గాలకు కొత్తగా ట్యాగ్ వేయాలని కోరారు. పవర్‌లూమ్ కార్మికులకు రుణమాఫీ ప్రకటించాలని, సబ్సిడీతో నూలు డిపోలు ఏర్పాటు చేసి కార్మికులకు అందించాలన్నారు. కార్యక్రమంలో చిలుకూరి లక్ష్మీనర్సయ్య, రావిరాల మల్లయ్య, బాల్యం శ్రీను, రఘుపతి, నాగార్జున, నామిని ప్రభాకర్, పెండెం గణేష్, జనార్ధన్, వెంకటయ్య, లింగయ్య, శ్రీను, లక్ష్మీనారాయణ, మార్కండయ్య, రాములు, చంద్రయ్య పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణల తొలగింపు



రోడ్డు వెంట ఆక్రమణలు తొలిగిస్తున్న సిబ్బంది

నార్కట్‌పల్లి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి-అద్దంకి రాష్ట్ర రహదారిపై నల్లగొండ బైపాస్ ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో ఏర్పాటైన తాత్కాలిక నిర్మాణాలను శుక్రవారం తొలగించారు. హైదరాబాద్, గుంటూరు నుంచి వచ్చి వెళ్లే వాహనాలు రోడ్డుకు ఇరువైపులా ఉన్న హోటళ్ల వద్ద నిలుపుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల వారం రోజుల వ్యవధిలోనే రెండు ప్రమాదాలు జరిగాయి. దీంతో ఎస్పీ శరత్‌చంద్ర పవార్ రోడ్డుపై ప్రమాదాలు జరగడానికి గల కారణాలను తెలుసుకున్నారు. దీంతో రోడ్డు ఆక్రమణలు తొలగించాలని స్థానిక పోలీసు అధికారులతో పాటు నామ్‌వే సంస్థ సిబ్బందిని ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఈ రాష్ట్ర రహదారి నిర్మాణ, నిర్వహణ బాధ్యతలను చూస్తున్న నామ్‌వే సంస్థ సిబ్బంది హోటళ్ల వద్ద రోడ్డుకు ఇరువైపులా 50 ఫీట్ల వరకు స్థలాన్ని తమ అధీనంలోకి తెచ్చుకుంటూ ఆక్రమణలను ప్రొక్లెయినర్‌తో తొలగించారు.

జాతీయ ఓబీసీ మహాసభ పోస్టర్ విడుదల



పోస్టర్ విడుదల చేస్తున్న ఓబీసీ సంఘం నాయకులు

గట్టుప్పల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): బీసీల హక్కుల సాధన కోసం ఆగస్టు 7న గోవాలో నిర్వహించనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ ప్రచార పోస్టర్‌ను మండల కేంద్రంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సం ఘం నియోజకవర్గ అధ్యక్షుడు వీరమళ్ల కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీసీలను గొడుగు కిందకి తీసుకువచ్చే ఉద్దేశంతో మహాసభ నిర్వహించబోతున్నట్లు చెప్పారు. బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడు వేణు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు గోపాల్ గౌడ్, బీసీ యువజన సంఘం నాయకులు రాఘవేంద్ర గౌడ్ ,రమేష్, ప్రవీణ్ నరసింహ శ్రీశైలం, స్వామి, హనుమంతు, ఉపేందర్ పాల్గొన్నారు.

ఆలయాల్లో సామూహిక కుంకుమార్చనలు



నల్లగొండ : షేర్ బంగ్లాలోని సంతోషిమాత ఆలయంలో కుంకుమార్చనలో పాలొన్న మహిళలు

నల్లగొండ కల్చరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : శ్రావణమాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పలు దేవాలయాల్లో శ్రావణ శుక్రవారం పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు తమ సమీపంలోని ఆలయాలకు చేరుకుని అమ్మవారిని దర్శించుకొని అభిషేకాలు, అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని షేర్‌బంగ్లాలోని సంతోషి మాత ఆలయం, వీటీ కాలనీలోని శ్రీదేవి, భూదేవి సహిత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం, బీట్ మార్కెట్‌లోని రామకోటస్థూప ఆలయంలో కుంకుమార్చనలు నిర్వహించారు.

కనకదుర్గ అమ్మవారికి పుష్పాభిషేకం

చిట్యాల : చిట్యాల కనకదుర్గ ఆలయంలో అమ్మవారికి వివిధరకాల పుష్పాలతో కనకదుర్గ అమ్మవారికి పుష్పాభిషేకం చేశారు. కార్యక్రమానికి మహిళాభక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ మారగోని అంజనేయులు, డైరెక్టర్లు బుద్ధ విమలకృష్ణమూర్తి, గంజి వెంకటేశం, రుద్రారపు లింగయ్య, జిట్టసాయిలు నాయకులు బొబ్బల పాండురెడ్డి, వేలుపల్లి వెంకటేశ్వర్లు, శివకోటి యాదగిరి, బొబ్బల రాంరెడ్డి పాల్గొన్నారు.

గాజులమ్మ తల్లిగా ఎల్లమ్మ దర్శనం

కనగల్ : మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారు శుక్రవారం గాజులమ్మ తల్లిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ముఖ్య అర్చకులు మల్లాచారి ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారికి విశేష అలంకరణలు చేసి చంద్ర హారతి పూజలు జరిపారు. అనంతరం ఎల్లమ్మ తల్లి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయంలో కుంకుమ అభిషేక పూజలు జరిపించి చీరసారె ఒడిబియ్యం బోన నైవేద్యాలను భక్తిశ్రద్ధలతో సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

● చిట్యాలరూరల్ : మండలంలోని నేరడలో శ్రీవఎహమ్మాయి శాంబవిదేవీ ఆలయంలో ప్రత్యేక పూజలను, అభిషేకాలను నిర్వహించారు. పురోహితులు అమ్మవారికి పూజాకార్యక్రమాలను అభిషేకాల అనంతరం పూజలను నిర్వహించారు

భవన నిర్మాణ కార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పించాలి

నల్లగొండ రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : భవన నిర్మాణ కార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక దొడ్డి కొమురయ్య భవనంలో శుక్రవారం నిర్వహించిన భవన నిర్మాణ రంగం బైడింగ్ బ్యాచ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో వారు మాట్లాడారు. భవన నిర్మాణ రంగంలో 18 రకాల కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. సమావేశంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, సైదచారి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తాడోజు నాగాచారి(రాజు), కార్యదర్శిగా కారం స్వామి, కోశాధికారి సింగం పిచ్చయ్య, ఉపాధ్యక్షుడిగా తిరుపారి సైదులు, సహాయ కార్యదర్శి మేడిశెట్టి సతీష్, కార్యవర్గ సభ్యులు కత్తుల శంకర్, కొత్తపెల్లి గోవిందు, సతీష్, దొరెపల్లి సైదులు, చింత అనిల్ కుమార్‌ను ఎన్నుకున్నారు.

నిబంధనలను సడలించాలి

మునుగోడు : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నిబంధనలను సడలించాలని సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇళ్ల నిర్మాణాల్లో విధించిన నిబంధనల షరతులు లబ్దిదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, అర్హులైన కార్మికులకు ఇళ్లు మంజూరి చేయాలని కోరారు. సమావేశంలో బెల్లం శివయ్య, పందుల చిన్న నర్సింహ, బొల్లు సైదులు, నర్సింహ, హుస్సేన్, మాలాద్రి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి నుంచి థర్మల్ వెలుగులు

(5వ పేజీ తరువాయి)

కుటుంబాలకు అర్హతల మేరకు ప్లాంటులో ఉద్యోగాలిచ్చేందుకు కార్యాచరణ చేపట్టామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క శుక్రవారం మరోమారు ఉద్ఘాటించారు. అందులో భాగంగా ఇప్పటికే 112 మందికి ఉద్యోగాలిచ్చామని, మిగిలిన నిర్వాసితుల కుటుంబీకులందరికీ పంద్రాగస్టులోగా ఉద్యోగాలివ్వాలని జెన్‌కో ఉన్నతాధికారులను ఆదేశించారు. నిర్వాసితులకు ఉద్యోగాలిచ్చే అంశంపై ఇక్కడి నుంచే ఉన్నతాధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశాలివ్వడంపై మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ హర్షం వ్యక్తం చేయడంతో పాటు, అధికారులు ఈ ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలని కోరారు. ఈ ప్రకటన నిర్వాసితులకు ఊరట కలిగింది. ప్లాంటు కోసం సేకరించిన 4,676 ఎకరాల భూమికి సంబంధించి 573 మందికి ఉద్యోగ కార్డులు ఇచ్చారు. వీరిలో ఇళ్లు సైతం కోల్పోయిన కుటుంబాలకు సంబంధించి ఇప్పటికే 112 మందికి ఉద్యోగాలు ఇవ్వగా, ఇళ్లు కోల్పోయినవారిలో ఉద్యోగార్హత కలిగిన మరో 21 మందికి, నిర్వాసితులు 440 మందికి కలిపి మొత్తం 473 మందికి ఈ ఆగస్టు 15లోగా ఉద్యోగాలిస్తామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. దీంతో ఆయా కుటుంబాల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

అదే సమయంలో పవర్‌ప్లాంటులో అటవీహక్కులు కలిగిన భూములు కోల్పోయిన మరో 290 కుటుంబాలకు సైతం ఉద్యోగావ అకాశాలు కల్పించాలని నిర్వాసితులు కోరుతున్నారు. అదేవిదంగా పెండింగ్ పరిహారాలు, ప్లాంట్ నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన కపూర్‌తండా, మోదుగులకుంటతండాలకు చెందిన గిరిజన కుటుంబాలకు ఏర్పాటు చేసిన ఆర్‌అండ్‌ఆర్ (పునరావాస పునర్నిర్మాణ కేంద్రం) సెంటర్లలో మరిన్ని మౌలిక వసతుల కల్పనకు కూడా దృష్టి సారించి పనులన్నీ పూర్తిచేయించాలని అధికారులను మంత్రులు ఆదేశించారు.

కేంద్ర పథకాలను ఇంటింటికీ వివరించాలి




సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ మండల అధ్యక్షుడు వెంకన్న

చిట్యాలరూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ అభివృద్ధి పథకాలను గ్రామాల్లో ఇంటింటికీ ప్రజలకు వివరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు పీక వెంకన్న అన్నారు. మండలంలోని గుండ్రాంపల్లిలో శుక్రవారం జరిగిన పార్టీ గ్రామస్థాయి కార్యకర్తల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దేశాభివృద్ధికి ప్రధాని నరేంద్రమోదీ అహర్నిశలు శ్రమిస్తున్నారని ప్రజలకు అభివృద్ధి సంక్షేమాన్ని దేశానికి సేవలందించడంలో ఆయనకు ఎవరు సాటిలేరన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. సమ్మేళనంలో పార్టీ మండల ప్రధానకార్యదర్శి గరిషె నరేష్ బూత్ అధ్యక్షులు మైల పరమేష్, రాచకొండ నరేష్, కామాటి సురేష్, చెరుకు ప్రవీణ్, గరిషె ఎల్లయ్య, గరిషె శ్రీనివాస్, గోపగోని అంజయ్య, జంగి నర్సింహ, నీల నర్సింహ, నార్సింగ్ వెంకటేష్, రాచకొండ మల్లేష్ పాల్గొన్నారు.

గొర్రెలకు నీలి నాలుక వ్యాధి సోకకుండా టీకాలు వేయించాలి

మర్రిగూడ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): గొర్రెలు, మేకలకు నీలి నాలుక వ్యాధి సోకకుండా రైతులు టీకాలు వేయించాలని మర్రిగూడ మండల పశు వైద్యాధికారి డాక్టర్ సురేందర్ సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసి టీకాలు వేశారు. ఈనెల 8 వరకు అన్ని గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తామని వైద్యాధికారి తెలిపారు.



ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	585.20 (298.0120)	2,57,545	2,57,545
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	642.93 (3.92)	389.29	652.60
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	171.4546 (40.4448)	2,12,271	1,88,278

చికెన్ ధరలు	లైవ్ : రూ.144	డ్రెస్ : రూ.220	స్కిన్‌లెస్ : రూ.245

రాష్ట్రానికి విద్యుత్ వెలుగులు అందించేందుకు యాదాద్రి థర్మల్ పవర్‌స్టేషన్ సిద్ధమవుతోంది. పవర్‌ప్లాంట్ నిర్మాణంలో ఒక్కో ఘట్టాన్ని విజయవంతంగా పూర్తిచేస్తున్న జెన్‌కో యంత్రాంగం విద్యుదుత్పాదన చేపట్టేందుకు అవసరమైన కార్యాచరణను ఒక్కోటిగా నెరవేరుస్తోంది. శుక్రవారం కీలకమైన యూనిట్-1 నుంచి ఉత్పత్తయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానించే ప్రక్రియను ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రారంభించారు.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి, నల్లగొండ)



థర్మల్ విద్యుత్ 1వ యూనిట్‌ను జాతికి అంకితం చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి, చిత్రంలో మండలి చైర్మన్ గుత్తా, మంత్రులు ఉత్తమ్, వెంకట్‌రెడ్డి, లక్ష్మణ్

ఫిబ్రవరి నుంచి.. థర్మల్ వెలుగులు

- యాదాద్రి పవర్ ప్లాంట్‌లో 4,000 మెగావాట్ల విద్యుదుత్పాదన
- పర్యావరణ అనుమతులు రావడంతో ముమ్మరంగా పనులు
- మార్చి 2026 నాటికి మొత్తం ప్లాంట్ సిద్ధం చేసేలా కార్యాచరణ
- హామీ ఇచ్చిన ఉపముఖ్యమంత్రి భట్టి

జిల్లాలోని దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి ఇప్పటి వరకు రెండు యూనిట్ల ద్వారా 1,600 మెగావాట్ల విద్యుదుత్పత్తికి లైన్‌క్లియర్ అయింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరునాటికి మిగిలిన మూడు యూనిట్లు కలిపి మొత్తం 4వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి చేపట్టడమేగాక దీన్ని గ్రిడ్‌కి అనుసంధానం చేసేందుకు అవసరమైన పనులన్నీ పూర్తిచేస్తామని జెన్‌కో ఇంజనీర్లు శుక్రవారం జరిగిన సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టికి వివరించారు.

ముమ్మరంగా సాగుతున్న పనులు..

థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ పర్యావరణవేత్తలు జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసువేశారు. ఈ కేసుతో పర్యావరణ అనుమతులను కేంద్ర పర్యావరణ సంస్థ నిలిపివేసి, ప్రజాభిప్రాయసేకరణ చేపట్టాలని ఆదేశించింది. ఈ మేరకు 2024 ఫిబ్రవరి 20న మరోసారి ప్రజాభిప్రాయసేకరణ చేపట్టి ఆమోదం తీసుకొని ఆ వివరాలనే జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్‌కు అధికారులు నివేదించారు. అనంతరం గ్రీన్ ట్రిబ్యునల్ కేసును కొట్టివేయడంతో, కేంద్ర పర్యావరణ సంస్థ అదే ఏడాది జూలై 5న అనుమతులు మంజూరుచేసింది. దీంతో అప్పటి నుంచి పనుల వేగం పెరిగింది. రాష్ట్ర ఇంధనశాఖ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి స్వయంగా ప్రతీ వారం అధికారులు, ఇంజనీర్లతో సమీక్షలు నిర్వహిస్తూ పనుల పురోగతికి లక్ష్యం విధించడంతో పనుల్లో వేగం పెరిగింది. మొత్తం ఐదు యూనిట్లకు శుక్రవారం నాటికి రెండు యూనిట్లకు సంబంధించి పూర్తి విద్యుదుత్పాదన ప్రక్రియ ప్రారంభమైంది. ఉత్పత్తయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు సైతం అనుసంధానం చేశారు.

యూనిట్-4కు సంబంధించి ఇప్పటికే సింక్రనైజేషన్ ప్రక్రియ పూర్తిచేయగా, ఈ నెలాఖరుకు సీవోడీ (కమర్షియల్ ఆపరేషన్ డిక్లరేషన్) ప్రకటిస్తామని వెల్లడించారు. మూడో యూనిట్‌కు సంబంధించి వచ్చే సెప్టెంబరు నెలాఖరు కు సింక్రనైజేషన్ పూర్తిచేసి, అక్టోబరు నెలాఖరుకు సీవోడీ ప్రకటించాలని నిర్ణయించారు. చివరగా ఐదో యూనిట్‌ను డిసెంబరు నెలాఖరు నాటికి సింక్రనైజేషన్ పూర్తిచేసి, వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరునాటికి సీవోడీ ప్రకటించాలని ఉన్నత స్థాయి సమీక్షలో నిర్ణయించారు. అదే సమయంలో రైల్వేలైన్ల నిర్మాణం, స్టాక్‌యార్డులు, ఫ్లైయాష్ రవాణా చర్యలు పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. నవంబరు నెలాఖరునాటికి ప్లాంటు వద్ద రైల్వే యార్డుల పనుల పూర్తికి ఆదేశాలు జారీచేశారు. అదే విధంగా ప్లాంట్ అధికారులు, సిబ్బంది నివాసాలకు ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌నకు డిప్యూటీ సీఎం భట్టి భూమిపూజ చేశారు. దీన్ని 2027 నవంబరు నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు.

పంద్రాగస్టులోగా ఉద్యోగాలు

జాతి ప్రయోజనాలు, రాష్ట్ర ప్రగతి కోసం తరతరాలుగా కుటుంబాలకు ఆదరువైన భూములు ఇచ్చిన త్యాగధనులను ప్రభుత్వం గుర్తిస్తుందని, వారి...

- మిగతా 8వ పేజీలో...

అత్యవసరమైతే 30శాతం విదేశీ బొగ్గు

యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ పనులు ప్రారంభించినప్పుడు 50శాతం విదేశీబొగ్గు, మరో 50శాతం స్వదేశీ బొగ్గుతో ప్లాంట్ నిర్వహిస్తామని ప్రభుత్వం పేర్కొంది. అనంతర కాలంలో మొత్తం స్వదేశీ బొగ్గుతోనే నిర్వహిస్తామని, తప్పనిపరిస్థితి ఎదురైతే, ఏదైనా ప్రత్యేక సందర్భంలో 30శాతం మేర విదేశీ బొగ్గును వినియోగించే ప్రయత్నం చేస్తామని తాజాగా ప్రభుత్వం ప్రకటించింది.

15లోపు ఉద్యోగాలు, పరిహారం

డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క 7

నేటి నుంచి ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ

11లోగా పూర్తికి విద్యాశాఖ సన్నాహాలు



నల్లగొండ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలలోని గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతుల ప్రక్రియ శనివారం ప్రారంభం కానుంది. విద్యాశాక ఇప్పటికే షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఖాళీలను ప్రకటించి అర్హులైన టీచర్లకు పదోన్నతులు కల్పించనున్నారు. ఈ నెల 2 నుంచి 11వ తేదీ వరకు ఈ ప్రక్రియను పూర్తి చేసేలా పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పనిచేసే సెకండరీ గ్రేడ్ టీచర్లకు ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్‌లుగా, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు పొందనున్నారు. స్కూల్ అసిస్టెంట్‌లకు గెజిటెడ్ హెచ్‌ఎంలుగా పదోన్నతులు కల్పించనున్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 100 నుంచి 120 మంది వరకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు పొందే అవకాశం ఉంది. గత ఏడాది జూన్, జూలైలో ఉపాధ్యాయులుకు పదోన్నతులు కల్పించగా, ఇటీవలే ఏడాది పూర్తయింది. మళ్లీ పదోన్నతులు కల్పిస్తుండటంతో ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పదోన్నతుల ప్రక్రియతో ప్రాథమిక పాఠశాలల్లో ఖాళీలు ఏర్పడే అవకాశం ఉంది.

షెడ్యూల్ ఇలా..

- ఈ నెల 2న వెబ్‌సైట్‌లో ఖాళీల ప్రదర్శన
- 3న సీనియార్టీ జాబితాలపై అభ్యంతరాల స్వీకరణ
- 4, 5వ తేదీల్లో స్కూల్ అసిస్టెంట్ల సీనియార్టీ జాబితా వెల్లడి
- 6న ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతికి స్కూల్ అసిస్టెంట్ల నుంచి వెబ్ ఆప్షన్ల స్వీకరణ
- 7న పదోన్నతుల ఉత్తర్వుల జారీ, ఖాళీల ప్రకటన, అభ్యంతరాల స్వీకరణ
- 8న ఎస్జీటీ సీనియార్టీ తుది జాబితా విడుదల
- 10న స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించేందుకు ఎస్జీటీలకు వెబ్ ఆప్షన్ ప్రక్రియ ప్రారంభం
- 11న ఎస్జీటీలకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి ఉత్తర్వుల జారీ

దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచాలి



సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

మిర్యాలగూడ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులకు ఇస్తున్న పెన్షన్‌ను రూ.3వేల నుంచి రూ.6వేలకు పెంచాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం పట్టణంలోని విద్యానగర్‌లో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన చేయూత పెన్షన్‌దారుల జిల్లా సన్నాహక సదస్సులో ఆయన మాట్లాడారు. తీవ్ర వైకల్యం, కండరాల క్షీణత కలిగిన వారికి ప్రభుత్వం నెలకు రూ.15వేలు పింఛన్ మంజూరు చేయాలన్నారు. ఏపీ రాష్ట్రంలో దివ్యాంగులకు రూ.15వేలు పింఛన్ ఇస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ప్రకటించినట్టు దివ్యాంగులకు రూ.6వేలు, చేయూత పెన్షన్‌దారులు, వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళ, గీత కార్మికులకు పెన్షన్ రూ.4016కు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా పెన్షన్‌లను పెంచలేదన్నారు. పెన్షన్‌ల పెంపుకోసం ఈ నెల హైదరాబాద్‌లో దివ్యాంగుల మహాగర్జన సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సభకు దివ్యాంగులు సహా పింఛన్‌దారులందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త వెంకన్న యాదవ్, రాష్ట్ర సమన్వయకర్త జానకిరామయ్య చౌదరి, రాష్ట్ర నేత అహ్మద్‌ఖాన్, జాతీయ నేత అందె రాంబాబు, గడ్డం ఖాసీం, వెంకటాచారి, సైదులు, రాజేష్, చైతన్య రెడ్డి, ఇంద్ర చౌదరి, శ్రీనివాస్, రామేశ్వరీ, లక్ష్మీ, సువర్ణ, శంకర్, మదన్‌నాయక్, నాగరాజు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమంలో రాష్ట్రం అగ్రగామి

ఎమ్మెల్యే మందుల సామేలు



సొసైటీ గోదామును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేలు, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

శాలిగౌరారం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): రైతే రాజుగా భావించి రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం శాలిగౌరారంలో రూ.90లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక సహకార పరపతి సంఘం కార్యాలయ భవనం, గోదాములను డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నా, దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. రుణమాఫీ చేసి తిరిగి కొత్త రుణాలు కూడా ఇస్తోందన్నారు. యూరియా కొరత లేకుండా రైతులకు చాలినంత ఎరువులు అందుబాటులో ఉంచిందన్నారు. నూతనంగా నిర్మించిన సహకారం సంఘం భవనం విశాలంగా, రైతులకు ఎంతో సౌకర్యవంతంగా ఉందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్లు పాశం సంపత్‌రెడ్డి, గుడిపాటి సైదులు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ నాగేశ్వరరావు, ఆడిటర్ జమీల్, నకిరేకల్ బ్రాంచ్ మేనేజర్ కరుణాకర్‌రెడ్డి, శాలిగౌరారం సింగల్ విండో చైర్మెన్ తాల్లూరి మురళీ, మార్కెట్ కమిటీ చైర్మెన్ పాదూరి శంకర్ రెడ్డి, వైస్ చైర్మన్ నరిగే నర్సింహ, సీఈవో నిమ్మల ఆంజనేయులు, నేముల రవికుమార్, పనికెర కృష్ణ, వంగూరి కవిత వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

డిప్యూటీ డీఎంహెచ్‌వో కళ్యాణ్ చక్రవర్తి



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో కళ్యాణ్ చక్రవర్తి

మర్రిగూడ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో కళ్యాణ్ చక్రవర్తి సూచించారు. శుక్రవారం మర్రిగూడ పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. వాటిని నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ మురుగు గుంతలు, నీటి తొట్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో గర్భిణులను ఆశా వర్కర్లు గుర్తించి, వారికి అవగాహన కల్పించి ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవం చేయించుకునేలా చూడాలన్నారు. సమావేశంలో డాక్టర్ దీప్తి, మర్రిగూడ మండల వైద్యాధికారి డాక్టర్ శాలిని, డాక్టర్ దీపక్, తదితరులు పాల్గొన్నారు.

నెంబరు ప్లేట్ మారిస్తే కుదరదు

- వాహనాలన్నింటికీ హెచ్‌ఎస్‌ఆర్పీ ఉండాల్సిందే
- పాత వాహనాలన్నింటికీ బిగించేందుకు సన్నాహాలు
- సెప్టెంబరు 30వరకు గడువు విధించిన కేంద్ర ప్రభుత్వం



వాహనాలన్నింటికీ హెచ్‌ఎస్‌ఆర్పీ (హైసెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్) బిగించుకోవాలని కేంద్ర ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీచేసింది. ఇకపై పాత, కొత్త వాహనాలతో సంబంధం లేకుండా అన్నింటికీ హైసెక్యూరిటీ నంబర్ ప్లేట్ అమర్చుకోవాల్సిందే.

- (ఆంధ్రజ్యోతి, యాదాద్రి)

కొంతమంది వాహనదారులు ఏళ్లుగా టెంపరరీ రిజిస్ట్రేషన్ నెంబర్‌తోనే గడిపేస్తున్నారు. మరికొంతమంది వాహనాలు ఇతరుల వద్ద కొనుగోలు చేసి వారి పేరున బదిలీ చేసుకోవడం లేదు. అయితే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు పోలీసులు విచారణలో వాహనానికి సంబంధించిన ఆర్సీలను పరిశీలిస్తే, వాహనం నడిపేది ఒకరైతే, రిజిస్ట్రేషన్ మరొకరి పేరుతో ఉంటోంది. అయితే పాత, కొత్త తేడా లేకుండా వినియోగించే వాహనం ఏదైనా విధిగా హైసెక్యురిటీ నెంబర్ ప్లేట్ ఉండాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం పాత నెంబర్లు ఉన్న వాహనాల నంబర్ ప్లేట్లు మార్చుకునేందుకు సెప్టెంబరు 30వరకు కేంద్రం గడువు విధించింది.

నెంబర్ ప్లేట్ పొందడం ఇలా..

హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్ పొందాలంటే రవాణాశాఖ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. వాహనదారులు ఎస్ఐఏఎం వెబ్‌సైట్ ఆధారంగా వీటిని పొందవచ్చు. ఈ వెబ్‌సైట్ పేజీని ఓపెన్ చేయగానే అందులో హెచ్‌ఎస్‌ఆర్పీ రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్‌ను ఎంచుకోవాలి. వాహన వివరాలు నమోదు చేసి బుక్ చేసుకోవాలి. వాటి ఆధారంగా తగిన రుసుము చెల్లించిన పక్షంలో నెంబర్ ప్లేట్ ఇంటికే వస్తుంది. దాన్ని వాహనానికి బిగించి ఆ ఫొటోను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి.

ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాలను పెంచుకోవాలి



కనగల్ పాఠశాలలో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈవో భిక్షపతి

డీఈవో బొల్లారం భిక్షపతి

కనగల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని డీఈవో బొల్లారం భిక్షపతి అన్నారు. శుక్రవారం కనగల్ హైస్కూల్‌లో జరిగిన కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. కాంప్లెక్స్ సమావేశాలకు ఉపాధ్యాయులు విధిగా హాజరుకావాలన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. అనంతరం కనగల్ కేజీబీవీని తనిఖీచేసి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. వంట గదితో పాటు పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఆయన వెంట ఎంఈవో పద్మ, కాంప్లెక్స్ హెచ్‌ఎం విద్యాభార్గవి, కేజీబీవీ ఎస్‌వో స్వప్న, సీఆర్‌పీలు ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

రజాకారులను తరిమిన యోధుడు కృష్ణమూర్తి



కాచం కృష్ణమూర్తి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నారి అయిలయ్య

వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి అయిలయ్య

నల్లగొండ రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): భూస్వాములను, నిజాం రజాకారులను తరిమిన రైతాంగ సాయుధ పోరాట యోధుడు కాచం కృష్ణమూర్తి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి అయిలయ్య, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ అన్నారు. కాచం కృష్ణమూర్తి వర్ధంతి సందర్భంగా శుక్రవారం దొడ్డి కొమరయ్య భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల కోసం పలు నిర్బంధాలను అధిగమించారని, పీడిత ప్రజల పక్షాన నిలిచిన మహోత్తర సాయుధ రైతాంగ పోరాటంలో సముచిత పాత్రను కృష్ణమూర్తి పోషించారని గుర్తుచేశారు. పోరుబాటలో ప్రజలను చైతన్యం చేస్తూ కష్టజీవుల రాజ్యస్థాపన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, మన్నెం భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

ఎస్జీటీలను ప్రాథమిక పాఠశాలల్లోనే సర్దుబాటు చేయాలి

ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లచ్చిరాం

రామగిరి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల పదోన్నతుల సమయంలో సర్దుబాటు ప్రక్రియ సరికాదని, ఎస్జీటీలను ప్రాథమిక పాఠశాలల్లోనే ఉంచాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడావత్ లచ్చిరాం శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పదోన్నతుల సమయంలో సర్దుబాటు చేయడం ద్వారా ప్రాథమిక పాఠశాలల్లో భారీగా ఖాళీలు ఏర్పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం చాలా ఉన్నత పాఠశాలల్లో సర్‌ప్లస్ ఉపాధ్యాయులు ఉన్నారని, వారిని అవసరం ఉన్న చోట సర్దుబాటు చేయాలన్నారు.

ఎస్జీటీలను విద్యార్థుల సంఖ్య పెరిగిన ప్రాథమిక పాఠశాలల్లో సర్దుబాటు చేయాలన్నారు. అలాగే పదోన్నతుల ప్రక్రియతో ప్రాథమిక పాఠశాలల్లో భారీగా ఖాళీలు ఏర్పడి విద్యార్థులకు గుణాత్మక విద్య అందదన్నారు. ఖాళీలను వెంటనే డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేయాలని కోరారు.

నిస్వార్థంగా పని చేస్తే గుర్తింపు

చింతపల్లి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి):నిస్వార్థంగా పనిచేసినప్పుడే గుర్తింపు ఉంటుందని తీదేడు మాజీ సర్పంచ్ కాయితిజితేందర్ రెడ్డి తెలిపారు. మండలంలోని తీదేడు గ్రామానికి చెందిన ముచ్చు కవితాచక్రధర్‌రావు అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ వికారాబాద్ కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంకుకు అసిస్టెంట్ రిజిస్టర్ గెజిటెడ్ ఆఫీసర్‌గా ప్రమోషన్ పొందారు. ఈ మేరకు వారిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్‌యాదవ్, ముచ్చు పాండురంగారావు పాల్గొన్నారు.

కేజీబీవీలో వృక్షశాస్త్రం బోధించడానికి దరఖాస్తుల ఆహ్వానం

మాడ్గులపల్లి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): మాడ్గులపల్లి కేజీబీవీ జూనియర్ కళాశాలలో వృక్షశాస్త్రం బోధించడానికి అర్హులైన మహిళా అభ్యర్థులు నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎస్‌వో సునీత శుక్రవారం తెలిపారు. ఎంఎస్సీ బోటని, బీఈడీ అర్హత కలిగి ఉండి గెస్ట్ ఉపాధ్యాయులుగా బోధించడానికి అర్హులైన మహిళా అభ్యర్థులు ఈనెల 4వ తేదీ లోపు మాడ్గులపల్లి కేజీబీవీలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

అభివృద్ధి పనులకు రూ.280కోట్లు మంజూరు



టౌన్‌షిప్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



యూనిట్-1ను ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు

వైటీపీఎస్ పరిసరాల అభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యం

దామరచర్ల, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం(వైటీపీఎస్) పరిసర ప్రాంతాల అభివృద్ధికి రంగం సిద్ధమైంది. ఈ ప్రాంత ప్రజల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, అత్యాధునిక వసతులతో ఆసుపత్రులు, అంబులెన్స్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. బొగ్గు, బూడిద లారీల రాకపోకలతో దెబ్బతిన్న రహదారులు సీసీ రోడ్లుగా మారనున్నాయి. ఇందుకోసం రూ.280కోట్లను మంజూరుచేయడమే కాకుండా అవసరమైన అనుమతులు ఇస్తున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ పరిశ్రమలోని 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం గల యూనిట్-1ను ప్రారంభించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లు హెలికాప్టర్‌లో ఉదయం 10.20గంటలకు పరిశ్రమలోని హెలిప్యాడ్ వద్ద దిగారు. అనంతరం ప్రత్యేక వాహనంలో పరిశ్రమ సమీపంలో కార్మికుల కోసం రూ.970కోట్లతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ పనులకు శంకుస్థాపన చేసి మొక్కలను నాటారు. అనంతరం ఉదయం 11.40కు పరిశ్రమలోకి ప్రవేశించి లిఫ్ట్ ద్వారా యూనిట్-1 వద్దకు చేరుకొని విద్యుత్ ఉత్పత్తి స్విచ్‌లను ఆన్ చేసి జాతికి అంకితం చేశారు. అనంతరం మిగిలిన మూడు యూనిట్ల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులు మంత్రులకు వివరించారు. విశ్రాంతి తీసుకున్న అనంతరం మంత్రులు మధ్యాహ్నం 2గంటలకు హెలిప్యాడ్‌కు వద్దకు చేరుకొని తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు.

స్థానికులకు అవకాశం కల్పించాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



పరిశ్రమ ఏర్పాటుకు స్థానిక ప్రజలు పూర్తి సహకారం అందించారని వారికి న్యాయం చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మంత్రులను కోరారు. ప్రాజెక్టు కోసం ఈ ప్రాంత ప్రజలు భూములు, ఇండ్లు కోల్పోయారని, పరిశ్రమ నుంచి వారికి పూర్తిస్థాయి సహకారం అందించాలని ఆయన కోరారు.



పరిశ్రమను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి,మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



యూనిట్-1ను ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను అలింగనం చేసుకుంటున్న మంత్రి ఉత్తమ్

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి : ఆర్డీవో



ఆసుపత్రిలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఆర్డీవో రమణారెడ్డి

దేవరకొండ, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి సూచించారు. దేవరకొండ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్ల హాజరు రిజిస్ట్రార్‌ను తనిఖీ చేశారు. అనంతరం పలు వార్డులను సందర్శించి రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ డాక్టర్లు విధులు సక్రమంగా నిర్వహించాలన్నాం రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు. ఆసుపత్రిలో సమస్యలను ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రకాష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులసంఖ్య పెరుగుతుందని, అదనపు పడకలు ఏర్పాటు చేయాలని సూపరింటెండెంట్ ఆర్డీవోను కోరారు. కలెక్టర్‌కు నివేదిక అందజేస్తానని ఆర్డీవో తెలిపారు.

సమస్యల పరిష్కారానికే 'ప్రజావాణి' : ఎమ్మెల్యే



ఎమ్మెల్యే బీఎల్ఆర్‌కు నోట్‌బుక్స్ అందజేస్తున్న వార్డు ఇన్‌చార్జి లక్ష్మణ్

మిర్యాలగూడటౌన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 27వ వార్డులో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాటితో పాటు ఇవ్వని హామీలను సైతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. రేషన్ కార్డులకు అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్లకు దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వర్షాకాల నేపథ్యంలో పట్టణ ఇంటికో మొక్క నాటి, సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, వ్యర్థాలను ఇళ్ల ముందు వేయరాదన్నారు. వార్డు ప్రజలను కోరారు. కాగా కాలనీ పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేకు వార్డు ఇన్‌చార్జి గొట్టిముక్కుల లక్ష్మణ్ నోట్ పుస్తకాలు అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో కట్కోజు వంశీ, రామపాటి వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, శివాజీ, మల్లయ్యచారి, శ్రీనివాస్, నాగేందర్, ధనలక్ష్మి, అరుణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

కోర్టులో ఆర్వో వాటర్ ప్లాంటు ప్రారంభం



వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న జడ్జి స్వప్న, ఎమ్మెల్సీ కోటిరెడ్డి

నిడమనూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మునిసిఫ్ కోర్టులో వజ్రతేజ రైస్ ఇండస్ట్రీస్ రూ.లక్ష సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంటును శుక్రవారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి టీ.స్వప్న, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోర్టులో కక్షిదారుల కోసం వాటర్ ప్లాంటు ఏర్పాటు చేసిన దాతలను అభినందించారు. కార్యక్రమంలో ఏపీపీ సాధన, రైస్ ఇండస్ట్రీస్ ఎండీ చిట్టిపోలు యాదగిరి, కుక్కడం రమేష్, నేలంటి శ్రీనివాస్, హేమంత్, న్యాయవాదులు చినవీరయ్య, పెద్దబోయిన శ్రీనివాస్, బొల్లం శ్రీనివాస్ పాల్గొన్నారు.

నో స్టాక్ పెట్టకూడదు: డీటీ రఘునందన్

చింతపల్లి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): పెట్రోల్ బంకు నిర్వాహకులు నోస్టాక్ బోర్డు పెట్టకూడదని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ ఎం.రఘునందన్ తెలిపారు. మండలంలోని వేంకటేశ్వరనగర్(మాల్), కుర్మేడ్ బంకుల్లో ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగు దొడ్ల నిర్వాహణతో పాటు వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్ అందించాలన్నారు. తూకాల్లో మోసం చేస్తే వెంటనే అనుమతి రద్దు చేసి సీజ్ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

ఆలయాల్లో శ్రావణ శుక్రవారం పూజలు



దేవరకొండ మార్కండేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

చింతపల్లి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసం రెండో శుక్రవారం సందర్భంగా భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని వెంకటేశ్వరనగర్ రాజరాజేశ్వరి, సంతోషిమాతాకు భక్తులు సామూహిక కుంకుమార్చన అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదం అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పూరె లక్ష్మణ్, పూజారి శ్రీకాంత్‌శర్మ, తది తరులు పాల్గొన్నారు.

● దేవరకొండ : పట్టణంలోని మార్కండేయస్వామి దేవాలయంలో భక్తులు కుంకుమార్చన, సామూహిక వరలక్ష్మి వ్రతాలు చేశారు. పట్టణంలోని సాయిబాబా, కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో కూడ భక్తులు శ్రావణమాసం పూజలు చేశారు.

పుస్తక పఠనంతో మానసిక పరిపక్వత



నూతన పుస్తకాలను ఉపాధ్యాయులకు పరిచయం చేస్తున్న టీవీవీ కన్వీనర్ కస్తూరి ప్రభాకర్, ఎంఈవో కె.శ్రీనివాస్

తిరుమలగిరి(సాగర్), ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): పుస్తక పఠనం ద్వారా విద్యార్థుల్లో మానసిక పరిపక్వత, ఆలోచన శక్తి పెరుగుతుందని తెలంగాణ విద్యా వికాస వేదిక కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కాంప్లెక్స్ టీచర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు మానసిక ఆందోళనలకు సమాజంలో పెరిగిపోతున్న హింసా ప్రవృత్తికి విచ్చలవిడిగా సెల్‌ఫోన్ల వినియోగం, అశ్లీల సినిమాలు, పోర్న్ వీడియోలు కారణమన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు ప్రతి రోజు తరగతి గదుల్లో ఒక కథను పరిచయడం చేయడం ద్వారా విద్యార్థుల్లో పుస్తక పఠనం పట్ల, సాహిత్యం పట్ల ఆసక్తి పెంపొందుతుందన్నారు. తరగతి గదిలో సమాజంలోని అన్ని సమస్యలు ప్రతిబింబించేలా చర్చ జరగాలన్నారు. మానవ విలువల పెంపొందించేలా తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషా పండితులు విద్యార్థులకు బోధించాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి కె.శ్రీనివాస్‌తోపాటు పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

జాల్‌తండా వాసికి గౌరవ డాక్టరేట్



నెల్సన్‌మండేలా పురస్కారాన్ని ముని నాయక్‌కు అందజేస్తున్న ప్రముఖులు

తిరుమలగిరి(సాగర్), ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని జాల్‌తండాకు చెందిన జటావత్ ముని నాయక్‌కు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో అల్లాయిడ్ ఆర్టిస్ట్ అసోసియేషన్, ఫ్రెండ్‌షిప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సినీహీరో మాణిక్‌రావు, జర్నలిస్టు మూర్తి మునినాయక్‌కు గౌరవ డాక్టరేట్‌తోపాటు నెల్సన్ మండేలా ఎక్సలెన్స్ అవార్డును ప్రదానం చేశారు. కవి రామకృష్ణ, డైరెక్టర్ విల్సన్, సివిల్ కోర్టు జడ్జి అంజినికుమార్ మునినాయక్‌ను శాలువాతో సన్మానించారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న పత్యానాయక్

దామరచర్ల, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేకాధికారి పత్యానాయక్ అన్నారు. మండలంలోని కొండ్రపోల్ జడ్పీ ఉన్నత పాఠశాల, బొత్తలపాలెం మోడల్ స్కూల్‌ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను, ఆహార పదార్థాల స్టాక్‌ను, ఆహార నాణ్యతను పరిశీలించి మాట్లాడారు. వర్షాకాలంలో దోమలు, ఈగలు విజృంభించకుండా పాఠశాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కొండ్రపోల్ గ్రామపంచాయతీలోని మురుగు కాల్వలను ఆయన పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన మురుగు నీరునిల్వ ఉండకుండా శుభ్రం చేయాలని కార్యదర్శిని ఆయన ఆదేశించారు. ఆయన వెంట ఎంఈవో బాలాజీనాయక్, హెచ్‌ఎం బాలు, నరహరి, కార్యదర్శి శారద ఉన్నారు.

డ్రగ్స్, గంజాయి మహమ్మారిని తరిమికొడుదాం

మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): డ్రగ్స్ గంజాయి, బెట్టింగ్ యాప్స్ మహమ్మారిని తరిమికొట్టాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవినాయక్, మల్లం మహేష్ పిలుపునిచ్చారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త యువచైతన్య సైకిల్ యాత్రలో భాగంగా శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో యాత్ర చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సమాజంలో డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాలు మద్యపానం వల్ల యువత చెడు వ్యసనా బారిన పడి తమ విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని అన్నారు. కార్యక్రమంలో పుల్లెంల శ్రీకర్, గుండాల నరేష్, కట్ట లింగస్వామి, మహేష్, సుధాకర్, శశిధర్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

చందంపేట, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో నిర్మాణరంగంలో సుమారు 7 కోట్ల మంది కార్మికులు పనిచేస్తున్నారని, వారికి ఎక్స్‌గ్రేషియా రూ.10లక్షలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్లు, స్థలాలు మంజూరు చేయాలని, 60 ఏళ్లు నిండిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ.10వేల పింఛన్ అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో వెంగలయ్య, మల్లయ్య, కొండల్, బిచ్చు తదితరులు పాల్గొన్నారు.

దయనీయంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల పరిస్థితి

కొండమల్లేపల్లి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల పరిస్థితి దయనీయంగా ఉందని అంగన్‌వాడీటీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యడమ సుమతమ్మ పేర్కొన్నారు. స్థానికంగా శుక్రవారం ఆమె మాట్లాడారు. రిటైర్‌మెంట్ తర్వాత అంగన్‌వాడి టీచర్లు రూ.2లక్షలు, ఆయాలకు రూ.లక్ష రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్స్ చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. ఐసీడీఎస్‌లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని అన్నారు.

ఆదర్శ పాఠశాలలో సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నిడమనూరు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేయడానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల శుక్రవారం ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 34, 7లో 5, 8లో 14, 9లో 17, ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీలో 12, ఎంపీసీలో 3, బైపీసీలో 5 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు.

బ్రాహ్మణ సంక్షేమానికి నిధులు కేటాయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రవిప్రసాద్‌శర్మ

నేరేడుగొమ్ము, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణ సంక్షేమానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని దేవరకొండ నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కుర్మేటి రవిప్రసాద్‌శర్మ అన్నారు. మండలంలోని పెద్దమునిగల్‌లో శుక్రవారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవరకొండలో బ్రాహ్మణ సంఘం భవనానికి నిధులు కేటాయించి పూర్తిచేయాలన్నారు. ఈ నెల 8న మూడో శుక్రవారం, వరలక్ష్మీవ్రతాలు, 27న వినాయకచవితి, సెప్టెంబరు 5న శుక్రవారం గణేష్ నిమజ్జనం జరుపుకోవాలని కోరారు. సమావేశంలో బ్రహ్మణసంఘం నాయకులు కుర్మేటి ఉమాశంకర్, రమాశంకర్, కుర్మేటి వంశీకృష్ణ, భాస్కరశర్మ, శ్రీనివాస్‌శర్మ, భిక్షపతిశర్మ, అజయ్‌శర్మ, గంప శశికుమార్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి ఏపీఎంగా యాదయ్య

కొండమల్లేపల్లి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి) : కొండమల్లేపల్లి ఏపీఎంగా వి.యాదయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన శ్రీనివాస్ నల్లగొండకు బదిలీ కాగా ఆయన స్థానంలో దేవరకొండలో పనిచేస్తున్న యాదయ్య కొండమల్లేపల్లికి బదిలీపై వచ్చారు. అంతకుముందు ఏపీఎంగా బాధ్యతలు స్వీకరించిన యాదయ్యకు సిబ్బంది స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో సత్తయ్య, రమేస్, రవి, రాజు, సంధ్య, లలిత తదితరులున్నారు.

కుమార్ కుటుంబానికి ఆర్థికసాయం

కొండమల్లేపల్లి, ఆగస్టు1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చింతచెట్టుతండాకు చెందిన నేనావత్ కుమార్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ కుమార్ వైద్య ఖర్చుల నిమిత్తం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఇస్లావత్ అభిషేక్ రూ.10వేలు శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు.

విజన్ ఉన్న నాయకుడు కేసీఆర్ : బీఆర్ఎస్వీ



కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

మిర్యాలగూడ టౌన్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విజన్ ఉన్న నాయకుడని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ. షోయబ్ అన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ యూనిట్ శంకుస్థాపన సందర్భంగా శుక్రవారం మిర్యాలగూడలో మాజీ సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన కేసీఆర్ రాష్ట్ర భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టులు రూపొందించారన్నారు. కృష్ణానది తీరాన కాంగ్రెస్ మంత్రులు ప్రారంభిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కేసీఆర్ ఆలోచనలకు ప్రతిరూపమేనన్నారు. కార్యక్రమంలో నాయకులు చిన్నాల అంజియాదవ్, శివకుమార్, శ్రీధర్, అభి, అజయ్, మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

నిడమనూరు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): పేదలకు సీఎం సహాయ నిధి వరమని నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.4.12 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం మార్కెట్ కార్యాలయంలో పంపిణీ చేసి మాట్లాడారు కార్యక్రమంలో నాయకులు నర్సింగ్ విజయ్‌కుమార్, పోలే రవి, చరక శ్రీను, బత్తుల సుజయ్, శ్రీను, అంకతి గిరి, శంకర్, రమేష్ పాల్గొన్నారు.

ఫిబ్రవరి నుంచి థర్మల్ వెలుగులు

(5వ పేజీ తరువాయి)

కుటుంబాలకు అర్హతల మేరకు ప్లాంటులో ఉద్యోగాలిచ్చేందుకు కార్యాచరణ చేపట్టామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క శుక్రవారం మరోమారు ఉద్ఘాటించారు. అందులో భాగంగా ఇప్పటికే 112 మందికి ఉద్యోగాలిచ్చామని, మిగిలిన నిర్వాసితుల కుటుంబీకులందరికీ పంద్రాగస్టులోగా ఉద్యోగాలివ్వాలని జెన్‌కో ఉన్నతాధికారులను ఆదేశించారు. నిర్వాసితులకు ఉద్యోగాలిచ్చే అంశంపై ఇక్కడి నుంచే ఉన్నతాధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశాలివ్వడంపై మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ హర్షం వ్యక్తం చేయడంతో పాటు, అధికారులు ఈ ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలని కోరారు. ఈ ప్రకటన నిర్వాసితులకు ఊరట కలిగింది. ప్లాంటు కోసం సేకరించిన 4,676 ఎకరాల భూమికి సంబంధించి 573 మందికి ఉద్యోగ కార్డులు ఇచ్చారు. వీరిలో ఇళ్లు సైతం కోల్పోయిన కుటుంబాలకు సంబంధించి ఇప్పటికే 112 మందికి ఉద్యోగాలు ఇవ్వగా, ఇళ్లు కోల్పోయినవారిలో ఉద్యోగార్హత కలిగిన మరో 21 మందికి, నిర్వాసితులు 440 మందికి కలిపి మొత్తం 473 మందికి ఈ ఆగస్టు 15లోగా ఉద్యోగాలిస్తామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. దీంతో ఆయా కుటుంబాల్లో ఆనందం వ్యక్తమవుతోంది. అదే సమయంలో పవర్‌ప్లాంటులో అటవీహక్కులు కలిగిన భూములు కోల్పోయిన మరో 290 కుటుంబాలకు సైతం ఉద్యోగావకాశాలు కల్పించాలని నిర్వాసితులు కోరుతున్నారు. అదేవిధంగా పెండింగ్ పరిహారాలు, ప్లాంట్ నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన కపూర్‌తండా, మోదుగులకుంటతండాలకు చెందిన గిరిజన కుటుంబాలకు ఏర్పాటు చేసిన ఆర్‌అండ్‌ఆర్ (పునరావాస పునర్నిర్మాణ కేంద్రం) సెంటర్లలో మరిన్ని మౌలిక వసతుల కల్పనకు కూడా దృష్టి సారించి పనులన్నీ పూర్తిచేయించాలని అధికారులను మంత్రులు ఆదేశించారు.

జంగయ్య మృతికి సంతాపం

చందంపేట, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): జంగయ్య మృతి బాధకరమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన నాగిళ్ల జంగయ్య మృతి చెందారు. విషయం తెలుసుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జంగయ్య మృతిపట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. ఆయన వెంట కేతావత్ శంకర్‌నాయక్, మోహన్‌కృష్ణ, నాగిళ్ల మహేష్, నరేష్, పెద్దులు ఉన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం

వేములపల్లి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ దీన సుజాత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పోలింగ్ సరళిపై విద్యార్థుల చేత మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎన్నికల నిర్వహణలో పాల్గొని వివిధ అధికారుల పాత్రలను విద్యార్థులు చక్కగా పోషించి ఓటు హక్కు వినియోగ తీరును మాక్ పోలింగ్‌లో పాల్గొని తమ ఓటును వినియోగించుకున్నారు. సందర్భంగా మాక్ పోలింగ్‌లో పాల్గొని చురుకైన పాత్ర పోషించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేష్, నయీమున్నీసా, లక్ష్మీ, ఖలీల్, విద్యార్థులు పాల్గొన్నారు.